



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 153 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు శనివారం 7 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :153 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE SAT 7 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## రుణ గ్రహీతలకు ఊరట.. కీలక వడ్డీ రేట్లు యథాతథం

- రెపో రేటును యథాతథంగా ఉంచిన ఆర్బీఐ
- 5.25 శాతంగా కొనసాగనున్న వడ్డీ రేటు
- ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్న ద్రవ్య పరపతి కమిటీ
- ద్రవ్యోల్బణం అదుపులోనే ఉందని వెల్లడి
- 'న్యూట్రల్' విధానానికే కట్టుబడిన రిజర్వ్ బ్యాంక్

మిగతా2లో

## ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ పరామర్శ యాత్రలపై సీఎం చంద్రబాబు ఎదురుదాడికి దిగారు. పరామర్శల పేరుతో గంటల తరబడి ట్రాఫిక్ ఆపి ప్రజలను ఇబ్బంది పెట్టడం, బలప్రదర్శనలతో రౌడీయిజం చేయడం వంటి రాజకీయాలు తన దగ్గర చెల్లవని, ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో తనకు బాగా తెలుసని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడకుండా కేవలం

మిగతా2లో

- బలప్రదర్శన కాదు.. అభివృద్ధి ముఖ్యమన్న చంద్రబాబు
- రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చి చూపిస్తామని వెల్లడి
- గత ప్రభుత్వంలో పోలవరం డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయిందని విమర్శ
- కల్తీ నెయ్యితో లడ్డూ ప్రసాదం తయారు చేయించారని ఆరోపణ
- భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ



# టీం 11... కల్తీకి, హత్యలకు బ్రాండ్ అంబాసిడర్లు

- బూత్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న నారా లోకేశ్
- బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపు
- విశాఖ ఉక్కును లాభాల్లోకి తెచ్చింది కూటమి ప్రభుత్వమేనని స్పష్టీకరణ
- దేశ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వస్తున్నాయని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:'టీం 11' బృందం కల్తీ మద్యం, కల్తీ నెయ్యి, బాబాయి హత్యకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారిందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. దేవుడిని అడ్డం పెట్టుకుని రూ.250 కోట్లు దోచుకుని, ఇప్పుడు కల్తీ నెయ్యి కేసులో క్లీన్‌చిట్ వచ్చిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన బూత్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు అనే విషయాన్ని జీవితాంతం గుర్తుంచుకోవాలి. నాయకులు ఎంత ఎదిగినా, ఎన్ని ఇబ్బందులు వచ్చినా చివరకు మన దేవాలయం లాంటి టీడీపీ ఆఫీసుకే వస్తారు. పార్టీని బలోపేతం చేసేందుకు మనం అహర్నిశలు కష్టపడాలి" అని చంద్రబాబు చెప్పిన మాటలను గుర్తుచేశారు.

### బూత్ స్థాయి నుంచే పార్టీ పునర్నిర్మాణం

"గ్రామస్థాయి నుంచి కాదు, బూత్ స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మాణం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టాం. బూత్ స్థాయిలో బలంగా ఉంటేనే టీడీపీ బలంగా ఉంటుంది" అని లోకేశ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల తర్వాత కొన్ని బూత్‌లలో వేవ్ ఉన్నా ఎందుకు గెలవలేకపోయామనే కారణాలను అన్వేషించాలన్నారు. తన అనుభవాన్ని వివరిస్తూ, "1985 తర్వాత మంగళగిరిలో టీడీపీ జెండా ఎగరలేదు. 2019లో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయినప్పుడు కలిగిన బాధ, ఆవేదన నాలో కసి పెంచింది. ఓడిన చోటే గెలవాలని కార్యకర్తలతో కలిసి బూత్‌ల వారీగా సమీక్షించి, నాలుగేళ్లు తూచా తప్పకుండా పనిచేసి విజయం సాధించాం" అని తెలిపారు. సంస్థాగత నిర్మాణంపై నమ్మకంతోనే గెలిచానని, ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

మిగతా2లో



## జగన్ పరామర్శ యాత్రలో విషాదం..

### జోగి రమేశ్ ఇంటి సమీపంలో వైసీపీ నేత మృతి

- జగన్ పర్యటన నేపథ్యంలో జోగి రమేశ్ ఇంటికి వస్తున్న వైసీపీ నేత
- పల్స్ పడిపోయి కుప్పకూలిన వైసీపీ నేత రాంబాబు

పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత జగన్ ఇబ్రహీంపట్నం పర్యటన సందర్భంగా విషాదం చోటుచేసుకుంది. మాజీ మంత్రి జోగి రమేశ్ ను పరామర్శించేందుకు ఆయన తాడేపల్లి నుంచి ఇబ్రహీంపట్నంకు బయల్దేరారు. ఈ క్రమంలో జోగి రమేశ్ ఇంటి సమీపంలో వైసీపీ నేత మృతి చెందారు. జగన్ వస్తున్న నేపథ్యంలో జోగి రమేశ్ ఇంటికి వెళుతున్న చిల్లకల్లు గ్రామ వైసీపీ అధ్యక్షుడు డి.రాంబాబు పల్స్ పడిపోయి కుప్పకూలారు. వెంటనే ఆయనను సమీప ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు. మరోవైపు కాసేపటి క్రితం జోగి రమేశ్ ఇంటికి జగన్ చేరుకున్నారు. ఆయన ఇంటిని పరిశీలించి, కుటుంబ సభ్యలను పరామర్శించారు. జగన్ పర్యటన సందర్భంగా ఓ కుర్రాడు కూడా మరణించినట్టు తెలుస్తోంది. బైక్ పై విన్యాసాలు చేస్తూ బార్ గేట్ ను ఢీకొనడంతో అతడు మృత్యువాతపడినట్టు సమాచారం. మృతిచెందిన కుర్రాడిని ఇబ్రహీంపట్నంకు చెందిన భార్గవ్ గా గుర్తించారు.



## ఓడిపోయాక కోర్టుకొస్తారా?

### ప్రశాంత్ కిశోర్ పార్టీ పిటిషన్‌పై సుప్రీం అసహనం

- ప్రశాంత్ కిశోర్ జన్ సురాజ్ పార్టీకి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ
- 2025 బీహార్ ఎన్నికలను రద్దు చేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణకు నిరాకరణ
- ఎన్నికల వేళ మహిళలకు రూ.10,000 పంచడంపై పిటిషన్‌లో ఆరోపణలు
- ప్రజలు తిరస్కరించాక కోర్టుకు వస్తారా అంటూ ధర్మాసనం అసంతృప్తి
- పాట్నా హైకోర్టుకు వెళ్లాలని సూచన

మిగతా2లో

## ఇస్లామాబాద్ లో భారీ పేలుడు... 69 మంది మృతి



- మృతుల సంఖ్య 69కి చేరగా, 169 మందికి గాయాలు
- నగరంలో ఎమర్జెన్సీని ప్రకటించినట్లు పోలీసు అధికారి వెల్లడి
- గాయపడిన వారిని ఆసుపత్రికి తరలింపు
- ఇస్లామాబాద్‌లోని షియా మసీదులో భారీ పేలుడు
- శుక్రవారం జుమ్మా ప్రార్థనల సమయంలో జరిగిన దాడి
- ఇది ఆత్మాహుతి దాడి అని అనుమానిస్తున్న అధికారులు

పెన్ పవర్ డెస్క్:ఆత్మాహుతి దాడి నేపథ్యంలో పాకిస్థాన్ ప్రభుత్వం ఇస్లామాబాద్‌లో ఎమర్జెన్సీ విధించింది. ఇస్లామాబాద్‌లోని షియా మసీదును లక్ష్యంగా చేసుకుని ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో మృతుల సంఖ్య 69కి చేరగా, 169 మంది గాయపడ్డారు. నగరంలోని షెహ్జాద్ టౌన్ ప్రాంతంలో గల షియా

మిగతా2లో



## హిందూపురంలో కాల్పుల కలకలం..

### రౌడీషీటర్‌పై పోలీసుల ఫైరింగ్

- హిందూపురంలో రౌడీషీటర్‌పై పోలీసుల కాల్పులు
- సీఐ, కానిస్టేబుల్‌పై కత్తితో దాడి చేసి పారిపోయేందుకు యత్నం
- రౌడీషీటర్ నాగేంద్ర కాలిలోకి దూసుకెళ్లిన బుల్లెట్
- నిందితుడిపై ఏపీ, కర్ణాటకలో 90 కేసులు నమోదు
- గతంలో గ్యాంగ్‌రేప్ కేసులోనూ నాగేంద్ర నిందితుడు

పెన్ పవర్ డెస్క్: శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలో కాల్పుల ఘటన కలకలం సృష్టించింది. చిలమత్తూరు మండలం ఎర్రకొండ అటవీ ప్రాంతంలో

మిగతా2లో

## కేంద్రమంత్రితో కలిసి 'క్వాంటం వ్యాలీ'కి నేడు సీఎం చంద్రబాబు శంకుస్థాపన



- అమరావతిలో 'క్వాంటం వ్యాలీ' ఏర్పాటుకు రంగం సిద్ధం
- నేడు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ శంకుస్థాపన
- భారత్‌లో తొలి 133 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు లక్ష్యం
- పరిశోధన, ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులు రానున్నాయని అంచనా
- సామాన్యుడి జీవితంలో మార్పులు తీసుకురానున్న క్వాంటం టెక్నాలజీ

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక సరికొత్త సాంకేతిక అధ్యాయానికి నాంది పలుకుతూ, అమరావతి నేడు ఒక చారిత్రక ఘట్టానికి వేదిక కానుంది. ప్రపంచ క్వాంటం టెక్నాలజీ రంగంలో రాష్ట్రాన్ని, దేశాన్ని అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'అమరావతి క్వాంటం వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం పునాదిరాయి పడనుంది.

మిగతా2లో

## తెలంగాణలో పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారం రద్దు!

- తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం చేయాల్సి ఉన్న పవన్
- ఎన్నికల ప్రచారం రద్దయినట్టు ప్రకటించిన జనసేన
- అనివార్య కారణాల వల్లే ప్రచారం రద్దయినట్టు సమాచారం



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం రద్దయింది. ఇంతకు ముందు వెలువడిన ప్రకారం రేపు, ఎల్లుండి ఆయన ప్రచారం చేయాల్సి ఉంది. తాజాగా ఆయన ఎన్నికల ప్రచారం రద్దయినట్టు

మిగతా2లో

మిగతా2లో

## ఎడిటర్ వ్యూ

# ఒంటరిగా బతకగలమా?

ఈ మధ్య కాలంలో తరచుగా యువత నోట వినిపిస్తున్న మాట కెరీర్ ముఖ్యం, పెళ్లి మా ఎదుగుదలకు ఆటంకం. మేము లక్షల జీతాలు తెచ్చుకుంటున్నాం. అవసరం అయితే ఇంట్లో పనులకు మనుషులను పెట్టుకుంటామనే ధోరణిలో వెళ్లిపోతున్నారు. అయితే, వీరు గ్రహించవలసిన విషయం ఏమిటంటే కొన్నాళ్ల వరకు ఈ జీవితం బాగానే ఉంటుంది. నలభై ఏళ్లు వచ్చాక అప్పుడు వీరిలో ఆలోచన మొదలవుతుంది. అప్పటి వరకు ఉన్న స్నేహితులు వారి వారి జీవితాల్లో స్థిరపడి పోవడం. బంధువులు దూరంగా ఉండటం, తల్లిదండ్రులు పెద్దవారై పోవడం.. ఈ నేపథ్యంలో వారి మనసుల్లో ఒక అలజడి. నిజానికి ఒంటరి జీవితం సుఖాన్ని, సంతోషాన్ని ఇస్తుందా? ముఖ్యంగా పెళ్లి చేసుకుని, పిల్లలు కలిగిన తర్వాత మనస్పర్థల కారణంగా విడిపోయిన జంటలు, ఒంటరిగా ఎన్నో రకాల కష్టాలు అనుభవిస్తున్నారు. ఆడవారు శారీరకంగా, మానసికంగా ఎంతో కష్టాలు పడుతున్నారు.. ఒంటరి జీవితం అనుకున్నంత సౌఖ్యంగా ఉండదు. ఒంటరిగా జీవిస్తూ పిల్లల్ని పెంచడం మరీ కష్టం. విద్యా వికాసం, ఆర్థిక స్వాతంత్రం, స్వతంత్ర భావాలను పెంపొందిస్తున్నాయి. అది ఒంటరి జీవితాన్ని ప్రోత్సహిస్తోంది. కావాలనో, విడాకుల కారణంగానో జీవిత భాగస్వామిని కోల్పోవడం వల్లనో ఇటీవల కాలంలో ఒంటరిగా జీవించే వారి సంఖ్య పెరుగుతోంది. ఒంటరిగా బతకడం వల్ల జీవితాన్ని మన చిత్తం వచ్చినట్లు గడిపే అవకాశం ఉన్నప్పటికీ భవిష్యత్తు పట్ల భయం, పిల్లల ఆర్థిక సామాజిక భద్రతను గురించిన చింత వెంటాడుతూ ఉంటుంది. కొంతమందికి జీవిత భాగస్వామి అకాల మరణం మానసికంగా కుంగదీస్తుంది. ఇంటా బయటా బాధ్యతలు, ఆర్థిక సమస్యలు వెంటాడుతుంటాయి.. దానికి తోడు పిల్లల్ని పెంచడం తలకు మించిన భారం అవుతుంది. గతించిన వారి పేరిట జీవిత బీమా, అదనపు ఆదాయ వనరులు ఉంటే కొంత ఊరట కలుగుతుంది. విడాకులు తీసుకుని వేరుపడిన వారిలో కొందరికి పిల్లల్ని పెంచాల్సిన అదనపు బాధ్యత ఉంటుంది. మనోవర్తి వంటి వాటివల్ల ఆర్థికంగా కొంత నిలదొక్కుకో గలిగినా మనిషి సాయం లేకపోతే కష్టం. మీరు బయటకు వెళ్లినప్పుడు పిల్లలను కనిపెట్టుకుని ఉండేందుకు ఎక్కువ జీతం ఇవ్వాల్సి వచ్చినా మంచి పని మనిషిని పెట్టుకోవాలి. మీ లక్ష్యాలను పెద్ద మొత్తంలో నిధులు అవసరమయ్యే సమయాలను నిర్ధారించుకోండి. పిల్లల, విద్య, వివాహం వంటి అవసరాలను దృష్టిలో ఉంచుకోండి. కావాలని ఇష్టపడి ఒంటరిగా ఉంటూ కుటుంబాన్ని ఏర్పాటు చేసుకుంటే తప్ప ఒంటరి జీవితం నల్లేరుపై నడక కాదు.. జీవితం అంత సాఫీగా సాగదు. అయితే సానుకూల దృక్పథంతో, ముందుచూపుతో ప్రణాళిక రూపొందించుకుంటే ఒంటరి జీవితం గడపడం కొంత కష్టమైనా ఒడిదుడుకులు లేకుండా ముందుకు వెళ్లవచ్చు.. ఏది ఏమైనా ఒక మనిషికి ఇంకొక మనిషి తోడు అవసరం తప్పక కావాలి. అటువంటప్పుడు వివాహం చేసుకుని ఒక కుటుంబాన్ని కలిగి ఉంటే, ఎటువంటి పరిస్థితులు ఎదురైనా సమాజంలో గౌరవం, భద్రత కలిగి ఉంటారు. కుటుంబం వలన ఎంతో కొంత మానసిక ధైర్యం లభిస్తుంది. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు ఒకటికి పదిసార్లు ఆలోచించి, పెద్దలతో సంప్రదించి నిర్ణయం తీసుకుంటే మంచిది. ఒంటరి జీవితం కొన్నాళ్ల వరకు బాగానే ఉన్నా, తర్వాత్తర్వాత అభద్రతా భావం కలిగిస్తుంది. కాబట్టి జాగ్రత్త.

# కేంద్రమంత్రితో కలిసి 'క్వాంటం వ్యాలీ'కి నేడు సీఎం చంద్రబాబు శంకుస్థాపన

- మొదటి పేజీ తరువాయి

ఈ కీలక కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ హాజరుకానున్నారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం గ్రామంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. శనివారం మధ్యాహ్నం 2:45 గంటలకు ముఖ్యమంత్రి తన క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి 3:00 గంటలకు శంకుస్థాపన ప్రదేశానికి చేరుకుంటారు. సాయంత్రం 6:00 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ ప్రాజెక్టుతో భారతదేశ క్వాంటం విప్లవానికి ఆంధ్రప్రదేశ్ నాయకత్వం వహించేందుకు మార్గం సుగమం కానుంది.

**రాష్ట్ర భవిష్యత్‌కు మైలురాయి**

అమరావతిలో ఏర్పాటు కానున్న క్వాంటం వ్యాలీ, రాష్ట్రానికే కాక దేశానికే ఒక మైలురాయిగా నిలవనుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారతదేశపు మొట్టమొదటి 133 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావడంలో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టి వంటి దిగ్గజ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ వ్యాలీ కేవలం ఒక భవన సముదాయంగా కాకుండా, ఒక సంపూర్ణ సాంకేతిక పర్యావరణ వ్యవస్థగా అభివృద్ధి చెందనుంది. క్వాంటం కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సార్స్ వంటి అత్యాధునిక రంగాలతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ఫైనాన్స్ వంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధికి ఇది కేంద్రంగా మారుతుంది.

దీని ద్వారా ప్రపంచ స్థాయి పరిశోధన సంస్థలు, గ్లోబల్ టెక్నాలజీ కంపెనీల పెట్టుబడులను ఆకర్షించడం, స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించడం, లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం సాధ్యమవుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

**సామాన్యుడికి ప్రయోజనాలు**

క్వాంటం టెక్నాలజీ కేవలం శాస్త్రవేత్తలకే పరిమితం కాదని, దాని ఫలాలు సామాన్యుడి జీవితంలో గణనీయమైన మార్పులు తీసుకువస్తాయని ప్రభుత్వం చెబుతోంది. ఉదాహరణకు, ఫార్మా రంగంలో పరిశోధనలు వేగవంతమై కొత్త ఔషధాలు త్వరగా అందుబాటులోకి వస్తాయి. వ్యాధుల నిర్ధారణ మరింత కచ్చితంగా మారుతుంది. వ్యవసాయ రంగంలో వాతావరణాన్ని, వర్షపాతాన్ని కచ్చితంగా అంచనా వేయడం ద్వారా రైతులు ప్రయోజనం పొందుతారు. అలాగే, బ్యాంకింగ్, డిజిటల్ లావాదేవీల భద్రత మరింత పటిష్టమవుతుంది. ఈ ఏడాది ఆగస్టు నాటికి భవన నిర్మాణం పూర్తిచేసి, డిసెంబర్ కల్లా క్వాంటం కంప్యూటర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఐటీ విప్లవానికి సిలికాన్ వ్యాలీ ఎలా కేంద్రంగా నిలిచిందో, భవిష్యత్తులో క్వాంటం కంప్యూటర్ల తయారీకి, పరిశోధనలకు అమరావతి గ్లోబల్ హబ్‌గా మారుతుందని అంచనా వేస్తున్నారు.

# టీం 11... కల్తీకి, హత్యలకు బ్రాండ్ అంబాసిడర్లు

- మొదటి పేజీ తరువాయి

నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం

ఐదు జోన్లలో 4,772 బూత్‌లను బలోపేతం చేసేందుకు 903 మంది సీనియర్ నాయకులను నియమించినట్లు లోకేశ్ వెల్లడించారు. "ప్రతి నాయకుడు బూత్‌కు కనీసం ఒక రోజు కేటాయించి, అక్కడి పరిస్థితులను తెలుసుకుని, పార్టీ బలోపేతానికి నివేదిక ఇవ్వాలి. ఇకపై బూత్ పనితీరు ఆధారంగానే రాజకీయ భవిష్యత్తు ఉంటుంది. కష్టపడి పనిచేసిన వారికే పార్టీలో పదవులు దక్కుతాయి," అని ఆయన స్పష్టం చేశారు. పసుపు జెండా కోసం ప్రాణాలు త్యాగం చేసిన అంజిరెడ్డి తాత, మంజుల, చెన్నుపాటి గాంధీ, తోట చంద్రయ్య వంటి కార్యకర్తలే తనకు స్ఫూర్తి అని అన్నారు.

**కూటమి ప్రభుత్వ ఘనతలను వివరించాలి**

"దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. విశాఖ ఉక్కును లాభాల్లోకి తీసుకువచ్చిన ఘనత డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్‌ది. విశాఖ రైల్వే జోన్ సాధించుకున్నాం. అమరావతి, పోలవరం పనులు వేగవంతం చేశాం. కర్నూలులో త్వరలోనే హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం," అని లోకేశ్ తెలిపారు. రూ.4 వేల పింఛను, తల్లికి వందనం, అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం, 16 వేల టీచర్ పోస్టుల భర్తీ వంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు.

**కూటమిలో విడాకులు ఉండవు**

"రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. కనీసం 15 ఏళ్లు కలిసికట్టుగా ముందుకు వెళితేనే అభివృద్ధి సాధ్యమని పవనన్న చెప్పారు. మన కూటమిలో విడాకులు, మిస్ ఫైర్‌లు, క్రాస్ ఫైర్‌లు ఉండవు. ఏవైనా సమస్యలుంటే మూడు పార్టీలు కూర్చొని చర్చించుకుంటాయి. వైసీపీ మన మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తుంది, అందరూ అప్రమత్తంగా ఉండాలి" అని లోకేశ్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు

- మొదటి పేజీ తరువాయి

రాజకీయం కోసం బలప్రదర్శనలు చేయడం సరికాదని, ఎన్నికల సమయంలో సత్తా చాటాలని ఆయన హితవు పలికారు. గతంలో కాన్వాయ్‌తో ఒకరి మరణానికి కారణమవ్వడం, బంగారుపాళ్యంలో మామిడి రైతుల కాయలను తొక్కించడం వంటి చర్యలు వారి రౌడీయిజానికి నిదర్శనమని విమర్శించారు.

కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గం, కలుగట్లలో మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు.

గత ఐదేళ్ల పాలనలో శ్రీవేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠను దెబ్బతీసేలా కల్తీ ప్రసాదంతో టీటీడీని అపవిత్రం చేశారని చంద్రబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. బాత్రూంలు శుభ్రపరిచే రసాయనాలతో తయారుచేసిన కల్తీ నెయ్యితో లడ్డూలు చేయించారని, దీనిపై సీబీఐ, సిట్ క్లీన్‌చిట్ ఇచ్చిందని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. తాము ఇప్పుడు ఆ తప్పును సరిదిద్ది, నాణ్యమైన లడ్డూ ప్రసాదాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఒకవైపు ప్రతిపక్ష రాజకీయ శైలిపై విమర్శలు గుప్పిస్తూనే, మరోవైపు తమ ప్రభుత్వ అభివృద్ధి అజెండాను, ముఖ్యంగా రాయలసీమ ప్రగతికి సంబంధించిన ప్రణాళికలను ఆయన వివరించారు. ఒకప్పుడు కరవుతో అల్లాడిన రాయలసీమను ఉద్యాన హబ్‌గా మారుస్తున్నామని, ఏటా 200 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తులు ఈ ప్రాంతం నుంచే వస్తున్నాయని చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి సౌకర్యాలతో సీమకు నీరందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. తాను రాయలసీమ బిడ్డనని, ఎన్టీఆర్ కూడా ఈ ప్రాంత ముద్దుబిడ్డేనని గుర్తుచేశారు. గత పాలకులు పోలవరాన్ని గోదాట్లో ముంచేశారని, డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయేలా చేసి రూ.400 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఇప్పుడు తాము అదనంగా రూ.1000 కోట్లతో డయాఫ్రమ్ వాల్‌ను పునర్నిర్మిస్తున్నామని, గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలం నీటిని రాయలసీమకు మళ్లించిన దూరదృష్టి తమదని పేర్కొన్నారు.

రాయలసీమ లిఫ్ట్ పేరిట గత పాలకులు డ్రామాలు ఆడారని, అనుమతులు లేవని ఎన్జీటీ ఆపినా మళ్లీ నాటకాలు మొదలుపెట్టారని ఎద్దేవా చేశారు. తాము వెస్ట్ కర్నూలులో వేదవతి ప్రాజెక్టు, గురు రాఘవేంద్ర, రాజోలిబండ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గుండ్రేవుల ప్రాజెక్టుపై పొరుగు రాష్ట్రాలతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని, ప్రజలపై ఎలాంటి భారం మోపబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, ఎంపీ నాగరాజు, స్థానిక ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఓడిపోయాక కోర్టుకొస్తారా?

ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్థాపించిన 'జన్ సురాజ్' పార్టీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికలను రద్దు చేసి, కొత్తగా పోలింగ్ నిర్వహించాలని కోరుతూ ఆ పార్టీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. పాట్నా హైకోర్టును ఆశ్రయించేందుకు పిటిషనర్‌కు స్వేచ్ఛనిస్తూ, పిటిషన్‌ను ఉపసంహరించుకున్నట్లుగా పరిగణిస్తున్నట్లు పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. జన్ సురాజ్ తరఫున సీనియర్ న్యాయవాది చందర్ ఉదయ్ సింగ్ వాదనలు వినిపించారు. ఎన్నికల సమయంలో అధికార పార్టీ 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' కింద మహిళలకు రూ.10,000 చొప్పున పంపిణీ చేసిందని, ఇది ఓటర్లను ప్రలోభపెట్టడం, లంచం ఇవ్వడం కిందకే వస్తుందని ఆరోపించారు. తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉన్న బీహార్‌లో ఇలాంటి పథకం ద్వారా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని పేర్కొన్నారు.

ఈ వాదనలపై ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. "మీకు ఎన్ని ఓట్లు వచ్చాయి? ప్రజలు తిరస్కరించిన తర్వాత ఉపశమనం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తారా?" అని ఘాటుగా ప్రశ్నించింది. ఈ పథకంపై అభ్యంతరం ఉంటే సరైన సమయంలోనే సవాల్ చేయాల్సిందని అభిప్రాయపడింది. మొత్తం ఎన్నికల ప్రక్రియను రద్దు చేయాలని కోరడం సరికాదని వ్యాఖ్యానించింది. దేశవ్యాప్తంగా ఉచిత పథకాలపై దాఖలైన ఇతర పిటిషన్లపై విచారణను కొనసాగిస్తామని

స్పష్టం చేసిన ధర్మాసనం, ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీ వేసిన ఈ పిటిషన్‌ను మాత్రం విచారించలేమని తేల్చిచెప్పింది. పిటిషనర్ సదుద్దేశాన్ని కూడా పరిశీలించాల్సి ఉంటుందని పేర్కొంది. దీంతో పిటిషనర్ తరఫు న్యాయవాది పాట్నా హైకోర్టును ఆశ్రయించేందుకు అనుమతి కోరగా, ధర్మాసనం అంగీకరించింది.



# వేలము ప్రకటన

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్ ) వారి కోర్టు, మచిలీపట్నం**

**ఇ.పి.నెం.17/2024, ఓ.యస్ .నెం. 191/2022**

**బిట్వీన్**

**బొందలపాటి రామకృష్ణారావు** — **డి.హెచ్.ఆర్.**

**ఎదిరి**

**బొందలపాటి రాజమ్మ మరియు ఇతరులు** — **జె.డి.ఆర్స్...**

పై నెంబరు అమలులో జె.డి. ఆర్స్ తాలూకు యీ నెంబరు డిక్రీ బాకీ క్రింద జప్తుకాబడిన దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని శ్రీ కోర్టువారు ది. 23-02-2026వ తేదీన ఉదయం గం.10.30 ని॥లకు పై కోర్టువారిచే వేలం జరుపబడును. సదరు వేలంలో పాల్గొనదలచినవారు కోర్టువారి ఎదుట పై తేదీన ఉదయం గం.10.30 ని॥లకు హాజరై వేలం పాటలో పాల్గొనవచ్చును.

అయిటం నెం.1- కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ డి॥ గూడూరు మండలం, మల్లవోలు గ్రామ పంచాయితీ ఏరియా, మల్లవోలు గ్రామ ఆర్.యస్. నెం. 916-1-ఎం-1 లో య.0-73 సెంట్లు మాగాణి భూమికి హద్దులు.
తూర్పు - బొందలపాటి లక్ష్మి గారి భూమి,
దక్షిణ - బొందలపాటి భానుచంద్ గారి భూమి,
పడమర - రావి కస్తూరిబాయి గారి భూమి,
ఉత్తర - బొందలపాటి భానుచంద్ గారి భూమి
యీ హద్దుల మధ్య య. 0-73 సెంట్లు లేదా 0.295 హెక్టార్లు మాగాణి భూమి మరియు

అయిటం నెం. 2 - కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ డి॥ గూడూరు మండలం, మల్లవోలు గ్రామ పంచాయితీ ఏరియా, మల్లవోలు గ్రామ ఆర్.యస్. నెం. 916-1-ఎం-1 లో య. 0-47 సెంట్లు ఆర్.యస్. నెం. 916-1-ఎం లో య. 0-26 సెంట్లు వెరశి రెండు నెంబర్ల దాఖలా య. 0-73 సెంట్లు మాగాణి భూమికి హద్దులు.
తూర్పు - బొందలపాటి లక్ష్మి గారి భూమి
దక్షిణ - ముగుగునీటి కాలువ
పడమర - బొందలపాటి భానుచంద్ మరియు బొందలపాటి రాజమ్మ గార్ల భూమి.
ఉత్తర - బొందలపాటి భానుచంద్ గారి భూమి

యీ హద్దుల మధ్య య.0-73 సెంట్లు లేదా 0.295 హెక్టార్లు మాగాణి భూమి మరియు

అయిటం నెం.3- కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ డి॥ గూడూరు మండలం, మల్లవోలు గ్రామ ఏరియా, మల్లవోలు గ్రామ ఆర్.యస్. నెం. 916-1-ఎం లో య.0-73 సెంట్లు మాగాణి భూమికి హద్దులు.
తూర్పు - బొందలపాటి లక్ష్మి గారి భూమి,
పడమర - ముగుగునీటి కాలువ,
ఉత్తరము - రావి కస్తూరిబాయి గారి భూమి.
దక్షిణ - బొందలపాటి రాజమ్మ గారి భూమి,
యీ హద్దుల మధ్య య. 0-73 సెంట్లు లేదా 0.295 హెక్టార్లు మాగాణి భూమి.
ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు ఏమియు లేవు.

మూడు అయిటములు కలపి డి.హెచ్.ఆర్. విలువ - రు. 20,00,000/-
అమీనా విలువ -0.42,00,000/-
ఎస్.ఆర్.ఓ. విలువ - రు. 41,49,500/-

వేలం వాయిదా తేదీ - 23-02-2026
ఫర్‌దర్ హియరింగ్- 02-03-2026
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

**ఎస్. శ్రీనివాస్,**
డి. హెచ్.ఆర్. తరపు న్యాయవాది,
రేపల్లె
సెల్. నెం: 9347076161


# రుణ గ్రహీతలకు ఊరట.. కీలక వడ్డీ రేట్లు యథాతథం

భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) కీలక వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచింది. పాలసీ రెపో రేటును ప్రస్తుతమున్న 5.25 శాతం వద్దే కొనసాగించాలని ద్రవ్య పరపతి కమిటీ (ఎంపీసీ) ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రకటించారు. దీంతో పాటు తమ 'న్యూట్రల్ మానిటరీ పాలసీ' వైఖరికే కట్టుబడి ఉన్నట్లు ఆయన స్పష్టం చేశారు. దేశ ఆర్థిక పరిస్థితులు, భవిష్యత్ అంచనాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు గవర్నర్ తెలిపారు. గత డిసెంబర్ సమావేశం తర్వాత ప్రపంచవ్యాప్తంగా ప్రతికూలతలు పెరిగినప్పటికీ, ప్రభుత్వం కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాలు ఆర్థిక వ్యవస్థకు సానుకూలంగా ఉన్నాయని ఆయన అన్నారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తూనే, వృద్ధికి ఆటంకం కలగకుండా సమతౌల్యం పాటించడమే 'న్యూట్రల్' వైఖరి ఉద్దేశమని వివరించారు. ద్రవ్యోల్బణం అదుపులోనే ఉందని, ఆర్బీఐ నిర్దేశించిన సహన పరిమితి కంటే తక్కువగా ఉందని మల్హోత్రా పేర్కొన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి రెండు త్రైమాసికాలకు సీపీఐ ద్రవ్యోల్బణ అంచనాలను వరుసగా 4 శాతం, 4.2 శాతానికి సవరించినట్లు తెలిపారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి అంచనాలు ఆశాజనకంగా ఉన్నాయని, దేశీయ అంశాలే దీనికి కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. గత డిసెంబర్‌లో జరిగిన సమీక్షలో వృద్ధిని ప్రోత్సహించేందుకు ఆర్బీఐ రెపో రేటును 5.5 శాతం నుంచి 5.25 శాతానికి (25 బేసిస్ పాయింట్లు) తగ్గించిన విషయం తెలిసిందే. అంతకుముందు ఆగస్టు, అక్టోబర్‌లలో రేట్లను స్థిరంగా ఉంచింది. ప్రస్తుతం రేట్లలో మార్పు లేనందున గృహ, వాహన రుణాలతో సహా ఇతర రుణాలపై వడ్డీ రేట్లు ఇప్పట్లో పెరిగే అవకాశం లేదు.

# తెలంగాణలో పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారం రద్దు!

- మొదటి పేజీ తరువాయి

జనసేన ప్రకటించింది. ఏపీలో రాజకీయ పరిణామాలు, పవన్ వ్యక్తిగత కారణాల వల్లే ప్రచారం రద్దయినట్టు సమాచారం. మరోవైపు, మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ జనసేన నేతలతో ఈ ఉదయం పవన్ భేటీ అయిన సంగతి తెలిసిందే. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల గురించి వారితో పవన్ చర్చించారు. ఎన్నికల్లో అనుసరించాల్సి వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షుడు బొంగునూరి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ ఇంచార్జి శంకర్ గౌడ్, రాజలింగం, సాగర్ (ఆర్కే నాయుడు) తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఇస్లామాబాద్ లో భారీ పేలుడు... 69 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

మసీదు ప్రధాన ద్వారం వద్ద పేలుడు సంభవించింది. ఈ పేలుడు వల్ల సమీపంలోని భవనాలు, కిటికీలు కూడా పగిలిపోయాయి. పేలుడు అనంతరం నగరంలో నగరవ్యాప్తంగా ఎమర్జెన్సీని ప్రకటించినట్లు ఇస్లామాబాద్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వెల్లడించారు. ముఖ్యమైన ప్రదేశాల్లో భద్రతా సిబ్బంది విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. ఈ దుర్ఘటనలో గాయపడిన వారిని పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, పాలీక్లినిక్ ఆసుపత్రికి తరలించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇస్లామాబాద్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ఖండించారు. ఈ ఘటన అత్యంత బాధాకరమని, పలువురు మృతి చెందారని అన్నారు. ఆత్మాహుతి దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.

## హిందూపురంలో కాల్పుల కలకలం..

- మొదటి పేజీ తరువాయి

నాగేంద్ర అనే రౌడీషీటర్‌పై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో బుల్లెట్ నాగేంద్ర కాలిలోకి దూసుకెళ్లి, అతను తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం, నాగేంద్రను అరెస్ట్ చేసేందుకు సీఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ రవి వెళ్లగా, అతను వారిపై కత్తితో దాడి చేశాడు. అనంతరం అక్కడి నుంచి తప్పించుకుని పారిపోతుండటంతో, ఆత్మరక్షణ కోసం సీఐ ఆంజనేయులు అతనిపై కాల్పులు జరిపినట్లు సమాచారం. నిందితుడు నాగేంద్రపై ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కలిపి సుమారు 90 కేసులు ఉన్నాయి. గతంలో హిందూపురంలో అత్తాకోడళ్లపై జరిగిన గ్యాంగ్‌రేప్ కేసులో కూడా ఇతను ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. చాలాకాలంగా తప్పించుకు తిరుగుతున్న నాగేంద్ర కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజా ఘటన చోటుచేసుకుంది. బుల్లెట్ గాయంతో పట్టుబడిన నాగేంద్రను పోలీసులు అదుపులోకి తీసుకుని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పెన్ పవర్

MARKAPURAM మార్కాపురం

మార్కాపురం - ప్రకాశం

# విద్యుత్ ఛార్జీలు రూపాయి కూడా పెంచలేదు.. ఇకపై పెంచబోము

**లో ఓల్టేజ్, అంతరాయాల పరిష్కారానికే సబ్ స్టేషన్ల నిర్మాణం**

**ఆర్డీఎస్ఎస్ తో గ్రామాల్లోనూ 24 గంటల విద్యుత్**

**అన్నదాతకు 9 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తాం**

**పీఎం సూర్యఘర్ తో వినియోగదారునికి 30 సంవత్సరాల లబ్ధి**

**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**



**గిద్దలూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 6**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు ఒక్క రూపాయి కరెంట్ ఛార్జీ పెంచలేదని, ఇకపైనా పెంచబోమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. గిద్దలూరులో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ శుక్రవారం పర్యటించారు. మంత్రి గిద్దలూరు లోని విద్యుత్ కార్యాలయంలో ను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా లో ఓల్టేజ్, విద్యుత్ అంతరాయాల సమస్య పరిష్కారానికే సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 సబ్ స్టేషన్ల నిర్మాణం చేస్తున్నామన్నారు. ఆర్డీఎస్ఎస్ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్డీఎస్ఎస్ పథకంతో ఫీడర్ లెవల్ బైఫరికేషన్ చేపట్టామని పేర్కొన్నారు. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లోనూ 24 గంటలూ విద్యుత్ సరఫరా చేయడంతో పాటు వ్యవసాయానికి నిరంతరాయంగా 9 గంటల నాణ్యమైన విద్యుత్ ను అందించే వెసులుబాటు కలుగుతుందన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఆర్డీఎస్ఎస్ పథకంలో భాగంగా రూ.650 కోట్లతో ఫీడర్ లెవల్ బైఫర్కేషన్ పనులు జరుగుతున్నాయని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఇందులో ఇప్పటికే 68 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. ఆర్డీఎస్ఎస్ పనులు జరిగే ప్రాంతంలో విద్యుత్ అంతరాయాల వల్ల కొంత అసౌకర్యం కలుగుతుందని, పథకం వల్ల కలిగే ఉపయోగాల్ని వివరిస్తూ అధికారులే ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. గిద్దలూరు నియోజకవర్గ పరిధిలో ఓల్టేజ్ సమస్యల పరిష్కారానికి ఇంకా ఐదు సబ్ స్టేషన్లు అవసరం అని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తన దృష్టికి తీసుకొచ్చారని మంత్రి తెలిపారు. ఆర్థిక వెసులుబాటు చూసుకుని ప్రాధాన్యతా క్రమంలో అన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మార్కాపురం, కనిగిరి ప్రాంతాల్లో రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేస్తున్న గ్యాస్ ప్లాంట్ వంటి సంస్థను గిద్దలూరు ప్రాంతంలోనూ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అడిగిన రెవెన్యూ డివిజన్ పై కూడా సీఎం సానుకూలంగా స్పందించారని మంత్రి వివరించారు.

**రూ.7000 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా పనులు.**

రాబోయే రోజుల్లో ఒక్క రూపాయి బిల్లు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ ను ప్రజలకు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. దానికి అవసరం అయిన 132, 220, 400 కేవీ వంటి సబ్ స్టేషన్లతో పాటు పవర్ లైన్ పనులను రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.7 వేల కోట్లతో చేపట్టామన్నారు. ఒక్క గిద్దలూరు నియోజకవర్గంలోనే రూ.90 కోట్లతో ఆర్డీఎస్ఎస్ పనులు జరుగుతున్నాయన్నారు. ఇందులో రూ.70 కోట్ల పనులు ఇప్పటికే పూర్తయ్యాయన్నారు. ఆర్డీఎస్ఎస్ నిధులతో పనులను త్వరితగతిన పూర్తి చేస్తే., కేంద్ర ప్రభుత్వాన్ని మరిన్ని నిధులు కోరే అవకాశం ఉంటుందని, అధికారులు ఆ దిశగా పనులను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా, ఎవరూ చేయని విధంగా 13 పైసలు ట్రూ డౌన్ చేశామన్నారు. దీనితో పాటు జగన్మోహన్ రెడ్డి ట్రూ అప్ చేసిన 40 పైసలను పూర్తిగా డౌన్ చేయడంతో పాటు, రాబోయే రోజుల్లో ఒక్కో యూనిట్ పై రూ.1.19 పైసలు తగ్గించే దిశగా పని చేస్తున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని గత వైసీపీ ప్రభుత్వంలో అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లు చేసి ప్రజలపై రూ.30 వేల కోట్ల భారం వేశారన్నారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారని మంత్రి గొట్టిపాటి విమర్శించారు.

**సూర్యఘర్ తో 30 ఏళ్ల లబ్ధి**

కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమలవుతున్న పీఎం సూర్యఘర్ పథకాన్ని అందరూ వినియోగించుకోవాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకునే లబ్ధిదారులకు రూ.78 వేల ప్రభుత్వ సబ్సిడీ ఉంటుందని వివరించారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు పూర్తి ఉచితంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ ప్యానల్స్ ను ఇంటిపై ఏర్పాటు చేసుకుంటే సుమారు 30 సంవత్సరాల వరకు లబ్ధి కలుగుతుందన్నారు. ఎక్కువ సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తే అదనపు లాభం కూడా కలుగుతుందని మంత్రి గొట్టిపాటి వివరించారు. రాష్ట్రంలోని ఒక్కో నియోజకవర్గంలో 10 వేల మంది గృహ వినియోగదారులు సూర్యఘర్ పథకంలో భాగం అయ్యే వెసులుబాటు ఉందన్నారు. అదే విధంగా పీఎం కుసుమ్ తో రైతులకూ సోలార్ విద్యుత్ అందిస్తామన్నారు.

**132-33 కేవీ సబ్ స్టేషన్ ను పరిశీలించిన మంత్రి గొట్టిపాటి.**

పర్యటనలో భాగంగా.. గిద్దలూరులో ఉన్న 132ల33 కేవీ సబ్ స్టేషన్ ను మంత్రి గొట్టిపాటి సందర్శించారు. సబ్ స్టేషన్ పనితీరు, విద్యుత్ లోడు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరులో 220 కేవీ సబ్ స్టేషన్ తో పాటు డివిజనల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్న స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి విజ్ఞప్తికి మంత్రి గొట్టిపాటి సానుకూలంగా స్పందించారు. సబ్ స్టేషన్లపై లోడ్ పడకుండా అవసరమైన చోట నూతన సబ్ స్టేషన్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్థానిక అధికారులకు సూచించారు. అదే విధంగా 220 కేవీ సబ్ స్టేషన్, డివిజనల్ ఆఫీస్ కు సంబంధించి డీపీఆర్ లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వెలిగొండను ఉరి తీసింది తెలుగుదేశం ప్రభుత్వం

**వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్**



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 6**

వెలిగొండ పై విషపు రాతలు విషపు మాటలు మాట్లాడవద్దని, వెలిగొండ ప్రాజెక్టు ను ఉరి తీసింది తెలుగుదేశం ప్రభుత్వమని రాష్ట్ర వైస్సార్సీపీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.వెలుగొండ ప్రాజెక్ట్ మొత్తం దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి,ప్రస్తుతం వైయస్ జగన్ హయాంలోనే జరిగిందని శాసనసభ్యులు తాడిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిడ్డనిచ్చిన మామకు వెన్నుపోటు, జన్మనిచ్చిన సీమకు వెన్నుపోటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాత్రమే దక్కుతుందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి మరణ శాసనం రాసిన ఘనత ప్రస్తుత ముఖ్యమంత్రి కి మాత్రమే దక్కిందని ఆయన అన్నారు. జన్మనిచ్చిన తల్లికి ఎలాగో న్యాయం చేయలేదని కనీసం ఐదు మార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి అధికారం ఏలిన రాష్ట్ర ప్రజలకు,నువ్వుపుట్టిన గడ్డకు ఏమి న్యాయం చేశావని ఆయన ప్రశ్నించారు. నీకు ప్రజలపై జాలి దయ బాధ్యతలు లేవని కేవలం నీకు కావాల్సింది రాజకీయ కుర్చీ మాత్రమే అన్నారు. పోతిరెడ్డిపాడు విషయం తాను ప్రశ్నించానని ,కేవలం పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు విషయం మాత్రమే ప్రశ్నిస్తున్నానని అసలు వెలుగొండ ప్రాజెక్టు ఎవరి సమయంలో జరిగిందా అనే ఆలోచన ఉందా లేదా అంటూ ఆయన అన్నారు. ఆరుసార్లు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి న,ఏనాడైనా వెలుగొండకు నిధులు మంజూరు చేశారా అంటూ అని అన్నా రు. రాష్ట్ర ప్రజలపై మీకు ముఖ్యంగా మీరు పుట్టిన రాయలసీమ ప్రాంతానికి న్యాయం చేయాలంటే మీ శిష్యుడైన తెలంగాణ ముఖ్యమంత్రి కి ఎందుకు దాసోహమయ్యారంటూ ఆయన అన్నారు. 841 అడుగులు ఉంటేనే తప్ప నీరు రాదని,తరలించవద్దని ఆదేశాలు జారీ చేసిన వారు ఎవరు అంటూ అన్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలలో వెలుగొండ ప్రాజెక్టుపై కృషిచేసిన ఏకైక నాయకులు దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ అని,తదనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు.. 1984లో డీపీఆర్ నుండి 2004 వరకు అధికారంలో ఉన్న ప్రభుత్వం టిడిపి మాత్రమేనని కానీ ఏనాడైనా రాష్ట్ర ప్రజల ఉన్నతికి వెలిగొండ ప్రాజెక్టుకు కృషి చేసిన వారు ఎవరైనా ఉన్నారా, వాటి విషయాలు పత్రికంగా తెలియజేయాలని ఆయన అన్నారు. వెలుగొండ ప్రాజెక్టుకు ఉరివేసింది కేవలం చంద్రబాబు ప్రభుత్వం మాత్రమే అని ఏనాడైనా వారు కనీసం వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేశారా అంటూ ఆయన ప్రశ్నించారు. రాయలసీమ ప్రాంతానికి ముఖ్యంగా పశ్చిమ ప్రాంతానికి కేటాయింపులు ఎలా చేశారు ఏ విధంగా ఉన్నాయో తెలియజేయాలని ఆయన కోరారు. దశాబ్దాల పాటు అత్యధికంగా పరిపాలన కొనసాగించిన తెలుగుదేశం పార్టీ రూపాయి బిళ్ళ కూడా వెలిగొండ ప్రాజెక్టుకు అభివృద్ధికి నిధులు మంజూరు చేయలేదని, కేవలం దివంగత వైయస్సార్ తదనంతరం జగన్ మాత్రమే నిధులు మంజూరు చేసిన విషయం రెండు రాష్ట్రాల ప్రజలకు తెలుసనీ అన్నారు. పార్టీలు ఏవైనా కావచ్చు న్యాయబద్ధంగా బాధ్యతలు నిర్వహించాలని అలా కాక ఇలా మాట్లాడడం నైతికత కాదన్నారు. వెలిగొండ నల్లమల సాగర్ నీటి నిల్వ ప్రాంతం 43 టీఎంసీలు కెపాసిటీ ఉంటే, వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ఏనాడైనా తట్టెడు మట్టి వేశారా అంటు ప్రశ్నించారు. జాతికి అంకితం చేసిన ప్రాజెక్టు విషయమై రెండు సంవత్సరాల నుండి అసత్య ప్రచారాలు నిర్వహిస్తున్నారని,అసలు టన్నెల్ టు లో ఫెడరల్ కెనాల్ లో చిన్న చిన్న పనులకు 20 నెలలుగా పనులను సాగిస్తున్నారు అని ఆయన తెలిపారు. కేవలం రెండు కిలోమీటర్ల మాత్రమే లైనింగ్ పనులు నిర్వహిస్తూ కోర్టులో ఉన్న కేసులను పరిష్కరించకుండా నిలిచిన యంత్రాన్ని తొలగించకుండా,ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం నిజంగా నైతికత లేని రాజకీయాలు నిర్వహిస్తున్న ఏకైక ప్రభుత్వం ఏకైక నాయకుడు మీరు మాత్రమే అన్నారు. వెలుగొండకు తీవ్రంగా ద్రోహం చేసింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మాత్రమే అన్నారు. నేటికీ ఆర్ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదని,పునరావాస కాలనీలో ప్రజలకు న్యాయం చేకూర్చలేదని ఆయన విమర్శించారు. ఈ ప్రాంత నాయకులకు అధికారులకు వెలుగొండ ప్రాజెక్టుపై శ్రద్ధ ఉంటే టీ-5కెనాల్ పై పలుమార్లు ప్రజానీకం పోరాటాలు చేసి ఉన్నారని, నేటికీ స్థల పరిశీలన చేయలేదంటే ఈ ప్రాంత ప్రజలపై మీకున్న అభిమానం ఏమిటో అర్థమవుతుందన్నారు. వెలుగొండ ప్రాజెక్టు అనేది టిడిపి పుట్టుక ముందే ప్రారంభమైందని దివంగత పూలసబ్బయ్య ఈ ప్రాంత ప్రజల కోసమే పోరాటాలు చేసి ఉన్నారని గ్రహిస్తే అర్థం అవుతుందని ఇదే పద్ధతి కొనసాగిస్తే ఈ ప్రాంత ప్రజలు ఎవరూ కూడా వారికి తగిన రీతిలో బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి, ఆళ్ల రామ కృష్ణ రెడ్డి,కందూరి గురు ప్రసాద్, ఒంగోలు సుబ్బారెడ్డి, సయ్యద్ జబివుల్లా, సయ్యద్ బుజ్జి,రాములు,తదితరులు పాల్గొన్నారు.

# మలినేని విద్యార్థికి బంగారు పతకం




**సింగరాయకొండ పెన్ పవర్ ,ఫిబ్రవరి 6**

స్థానిక మలినేని గ్రూప్ ఆఫ్ కాలేజీల్లో ఒకటైన మలినేని లక్ష్మయ్య వెటర్నరీ కాలేజీ విద్యార్థికి బంగారు పతకం లభించింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన స్పెషల్ ఒలంపిక్స్ భారత్ అథెలిటిక్స్ లోషాట్ పుట్ విభాగం నందు వెలిది మారుతి ప్రసన్న కుమార్ బంగారు పథకాన్ని సాధించాడు. కళాశాలల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు మాట్లాడుతూ మా విద్యార్థి ఇలా సాధించటం చాలా గొప్పగా ఉందని హర్షం వెలిబుచ్చుతూ ఈ విద్యార్థిని అభినందించారు. డైరెక్టర్ డాక్టర్ గోపాలకృష్ణమూర్తి, పీ. డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇక్కడ చదువుతోపాటు క్రీడలను కూడా బాగా ప్రోత్సహిస్తున్నందుకు నిదర్శనమని అంటూ విద్యార్థిని అభినందించారు. ఆ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ షాలోమి, ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, ఎస్ అండ్ హెచ్ హెచ్వో డి వసుమతి తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం తో పాటు విద్యార్థులు అందరూ ప్రసన్నకుమార్ ను అభినందించారు.

## గిద్దలూరు నియోజకవర్గానికి ఆగస్టులోగా

# వెలుగొండ ప్రాజెక్టు నీరు అందిస్తాం

**గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుంది.**

**గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నాయకత్వంలో గిద్దలూరు ను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి.**

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**






**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 6**

వెలుగొండ ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తి చేసి, ఏడాది ఆగస్టు చివరినాటికి వెలుగొండ ప్రాజెక్ట్ జలాలు, గిద్దలూరు నియోజకవర్గానికి అందించగలమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. కొమరోలు మండలం చింతలపల్లి పంచాయతీలోని కసినేపల్లి గ్రామ సమీపంలో దాదాపు నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించిన నూతన 33/11 కేవీ విద్యుత్ సబ్స్టేషన్ ను శుక్రవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభోత్సవం చేశారు. సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ కట్ట వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ రాజబాబు ,గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి, మార్కాపురం జిల్లా సబ్ కలెక్టర్ బివి శివరామిరెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ సబ్ స్టేషన్ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి రవికుమార్ మాట్లాడుతూ, వెలుగొండ ప్రాజెక్ట్ పనులను వేగవంతంగా పూర్తి చేసి ఆగస్టు 31 నాటికి వెలిగొండ జలాలను గిద్దలూరు నియోజకవర్గానికి అందించేందుకు కృషి చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. దీనితో గిద్దలూరు నియోజకవర్గంలోని 30 వేల ఎకరాలకు సాగునీరు అందగలదని ఆయన పేర్కొన్నారు .మొదటి దశలో గిద్దలూరు ను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయడంలో కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయని, అయితే రెండవ దశలో గిద్దలూరును రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయనున్నట్లుగా ఆయన తెలిపారు .గిద్దలూరు నియోజకవర్గం పారిశ్రామికంగా ఎంతో అనుకూలంగా ఉన్నదని అందువల్ల గిద్దలూరు ను పారిశ్రామిక వాడగా తీర్చి దిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 200 విద్యుత్ సబ్స్టేషన్లను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అలాగే గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కోరిక మేరకు కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలో 220ఎజ సబ్స్టేషన్ ఏర్పాటు చేయుటకు కృషి చేస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తనతో చర్చిస్తూ ఉన్నారని వాటిని దశల వారిగా పరిష్కరించి గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపేందుకు అశోక్ రెడ్డికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు .రాష్ట్రవ్యాప్తంగా 132 కెవి, 220,400 కే.వి సబ్ స్టేషన్లను 7,000 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఆయన చెప్పారు. నిధులు కొరత కారణంగా అన్ని పనులు ఒకే పర్యాయం చేయుటకు ఇబ్బందులు ఏర్పడుతున్నట్లుగా ఆయన వివరించారు. ఆర్డిఎస్ఎస్ పథకం ద్వారా గ్రామాలలో కొత్త రైల్వే ఏర్పాటు చేసి ప్రజలకు 24 గంటల పాటు, రైతులకు 9 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గుజరాత్ రాష్ట్రంలో వలే మన రాష్ట్రంలో కూడా ప్రతి ఇంటిపై సోలార్ కనెక్షన్లు ఉండాలనే లక్ష్యంతో ఆ దిశగా కృషి చేస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం తొమ్మిది పర్యాయాలు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై పెను భారం మోపిందని ,అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ట్రూ అప్ ఛార్జీలను 13 పైసలు తగ్గించిందని అంటూ గత ప్రభుత్వం చేసిన అప్పులను తీరుస్తూనే మరోవైపు రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాజబాబు మాట్లాడుతూ, ఆర్డిఎస్ఎస్ పథకం ద్వారా కొత్త లైన్ల ఏర్పాటు జరుగుతున్నందువల్ల గ్రామాలలో అప్పుడప్పుడు విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగుతున్నదనే వాస్తవాన్ని ప్రజలకు విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది వివరించాలన్నారు. గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సహకారం, ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రోత్సాహంతో కృషి చేస్తున్నామని అంటూ విద్యుత్ సబ్స్టేషన్కు భూమి పూజ జరిగిన నాలుగు నెలల లోపే ప్రారంభోత్సవం చేయటం అభినందనీయమని ఆయన తెలిపారు. ఆ కార్యక్రమంలో ఎస్ ఈ కట్టా వెంకటేశ్వర్లు, మార్కాపురం ఆపరేషన్ ఈ ఈ బివి నాగేశ్వరరావు, కన్స్ట్రక్షన్ ఈ ఈ నాగేశ్వరరావు, గిద్దలూరు ఆపరేషన్ డి ఈ ఈ బి వై శేషగిరిరావు, కన్స్ట్రక్షన్ డి ఈ సత్యనారాయణ, కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు విద్యుత్ శాఖ సిబ్బంది ,కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, కొమరోలు సహకార సంఘం అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి, ఎడమకల్లు సహకార సంఘం అధ్యక్షులు బిజ్జం రవీంద్రారెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి ,డైరెక్టర్లు బిజ్జాల తిరుమలరెడ్డి ,షేక్ హసీనా ,గజ్జలకొండ నారాయణ కొమరోలు వార్డు నెంబర్లు సుభాని ,జమాల్, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరం రెడ్డి శంకర్ రెడ్డి ,ముత్తుముల ఎల్లారెడ్డి, తోపాటు కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమిషన్ మెంబర్ గౌతమ్ రాజ్‌కి ఫిర్యాదు చేసిన వెంకటమ్మ



**త్రిపురాంతకం ఫిబ్రవరి 06 పెన్ పవర్**

త్రిపురాంతకం మండలం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి బొందలపాటి వెంకటమ్మ అనే దళిత మహిళను మూడు నెలల క్రితం అన్యాయంగా తొలగించారని ఆమె కమిషన్ నెంబర్ గౌతమ్ రాజు దగ్గర వాపోయింది. మరియు త్రిపురాంతకంలో అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేయాలని త్రిపురాంతకానికి చెందిన అంబేద్కర్ వాదులు ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు ఆయనను కలిసిన వారిలో మార్కాపురం జిల్లా జేఏసీ ఉపాధ్యక్షులు గొట్టిముక్కల యోహాన్ బొందలపాటి నాసరయ్య, వెంకటమ్మ, కొట్టే అంజయ్య, వడ్డేముక్కల అఖిల్, బొందలపాటి అనిల్, గుమ్మడి గిరి, పాటిబండ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమిషన్ మెంబర్ సభ్యులు గౌతమ్ రాజుకు పలు సమస్యలపై వినతి పత్రం అందించిన అంబేద్కర్ కాలనీ యూత్



**త్రిపురాంతకం ఫిబ్రవరి 06 పెన్ పవర్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు అయినటువంటి డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజు ని కలిసిశుక్రవారం అంబేద్కర్ యూత్ అందరూ అంబేద్కర్ ఆడిటోరియం గురించి స్మశానానికి సంబంధించిన రోడ్డు గురించి సైడ్ వాళ్ల గురించి మాట్లాడటం జరిగింది విషయంపై డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజు సానుకూలంగా స్పందించి త్వరలో మీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అంబేద్కర్ యూత్ తరపున గౌతమ్ రాజు కి ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బొందలపాటి చిన్న వెంకటస్వామి కర్ణమాల రాజేంద్ర పాల్ తప్పెట్ల పెద్ద జ్ఞానయ్య మాలపాటి సుందర్ బాబు మెరుగుమల్లి బాబు బందలపాటి మరియదాసు బొందలపాటి జోసెఫ్ నేల బుజ్జి పాటిబండ్ల కోటి రామచంద్ర అంజయ్య ఎల్లంపల్లి కోటి సాతులూరి సన్నీ కొట్టుముక్కల అనంతరావు మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా తెలుగుదేశం అధ్యక్షురాలును సత్కరించిన డాక్టర్ గీత



**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 6**

కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు జి కృష్ణమ్మను రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యురాలు డాక్టర్ స్వర్ణ గీత సత్కరించారు. కర్నూలు లో జరిగిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు ప్రమాణ స్వీకారానికి హాజరైన డాక్టర్ గీత ఆమెను శాలువా తో సత్కరించి, పూల బొకే అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. కృష్ణమ్మ నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని డాక్టర్ గీత వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ గీతతో పాటు పొదిలి పట్టణ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాసిం, తెలుగుదేశం సీనియర్ నాయకులు కంచర్ల శ్రీనివాసులు, పీవీ సురేష్, చల్ల హరి తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు పునరుద్ధరించాలి

**సంక్షేమ బోర్డు పథకాల సాధన కోసం**

**ఫిబ్రవరి 12 సమ్మెను జయప్రదం చేయండి**

**భవననిర్మాణ కార్మిక సంఘం నాయకులు డి శ్రీనివాసులు.**



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 6**

దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్మిక సంఘాల జాతీయ సమ్మెలో గిద్దలూరు పట్టణంలోని భవన, ఇతర నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయం లో భవనిర్మాణ కార్మిక సంఘం ఫిబ్రవరి 12 సమ్మె గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డి శ్రీను మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలల పైగా అవుతున్న ఇప్పటికి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు ప్రారంభించలేదన్నారు. భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు పునరుద్ధరించక పోవడంతో చాలామంది కార్మికులు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు ప్రారంభించాలని దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో పెయింటర్ సంఘం నాయకులు జె యోహాన్, బి శేఖర్, ఏ రఫాయల్ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం.. నేరాల నియంత్రణలో మహిళలదే కీలక పాత్ర...

## అద్దంకిలో భారీ ర్యాలీ నిర్వహించిన సి.ఐ

**అద్దంకి ఆర్సీ ఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 6:**

సమాజంలో జరుగుతున్న నేరాలను అరికట్టడంలో, కుటుంబ వ్యవస్థను కాపాడటంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అద్దంకి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బరాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక డ్వాక్రా సంఘం సభ్యులతో శాంతి భద్రతలు, సామాజిక అంశాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ.. యువతను పెడదోవ పట్టిస్తున్న గంజాయి వంటి మత్తు పదార్థాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని, తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలని సూచించారు. అలాగే సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు (ఆన్లైన్ మోసాలు) పెరిగిపోతున్నాయని, తెలియని లింకులు క్లిక్ చేయడం గానీ, ఇతరులకు ఓటీపీలు చెప్పడం గానీ చేయరాదని హెచ్చరించారు.

**మహిళా చట్టాలపై అవగాహన**

మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నిషేధ చట్టాలపై ఆయన సభ్యులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించారు.



ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ద్విచక్ర వాహనాల పై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రమాదాల సమయంలో ప్రాణ రక్షణకు కవచం లాంటిదని తెలిపారు. అలాగే



ఒంటరిగా వెళ్లేటప్పుడు, జనసంచారం లేని ప్రదేశాల్లో మెడలోని గొలుసులను దొంగిలించే (చైన్ స్నాచింగ్) వారి పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమావేశం అనంతరం ఈ సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా డ్వాక్రా మహిళలతో కలిసి పోలీసులు అద్దంకి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు చేబూని నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, డ్వాక్రా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రైవేటు హాస్పిటల్ ప్రారంభోత్సవంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 6**

గిద్దలూరు పట్టణంలో ప్రయివేటు వ్యక్తులు ఏర్పాటు చేసిన మల్టిస్పెషాలిటి వైద్యశాలను రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం ప్రారంభించారు . ఈసందర్బంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ వైద్యశాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు, వైద్యం వ్యాపార తో కాకుండా సేవాభావం తో పేషంట్ల కు సేవలు అందిస్తే మంచి పేరుప్రతిష్ఠలు అందుతాయన్నారు. వైద్యశాలలో ఆధునిక ,సాంకేతిక పరికరాలను అందుబాటులోకి తేవాలని, అన్ని రకాల పరీక్షలు ఇక్కడే అందుబాటులో ఉండాలన్నారు ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మార్కాపురం జిల్లా కలెక్టర్ రాజబాబు లు పాల్గొని నియోజకవర్గం ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ల , ఎప్పుడూ అందుబాటులో ఉండాలని పేద



ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు అనంతరం హాస్పిటల్ యాజమాన్యం మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని, జిల్లా కలెక్టర్ రాజబాబు ను శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ నాయకులు కౌన్సిలర్ లు, వార్డు నాయకులు, నియోజకవర్గం కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు హాస్పిటల్ ప్రారంభోత్సవం లోపాల్గొన్నారు.

# ఎల్ఈడి లైట్స్‌తో ప్రమాదాలు -ఆర్టీవో నాగలక్ష్మి







**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 6**

వాహనాలకు అమర్చే ఎల్ఈడి లైట్స్ వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంది అని ఆర్టీవో నాగలక్ష్మి అన్నారు. కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మి ఆర్టీవో కార్యాలయం వద్ద ఉదయం గం 11.30 ని నుండి గం 12.30 ని వరకు లైట్స్ (డ్యాజిలింగ్ లైట్స్) పై ప్రత్యేక తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా ఆర్టీసీ హైర్ వెహికల్స్ 4 , ఆటో రిక్షాలు 12, మోటార్ సైకిల్స్ 10, కాలేజి బస్సులు 3 ఎల్జీవి వాహనములు 12, మాక్సీ క్యాబ్ లు 4, ఆపి ఎల్ ఈ డి లైట్స్ వల్ల జరిగే ప్రమాదముల గురించి వివరించి తొలగించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో టీ.వీ నాగలక్ష్మి మాట్లాడుతూ వాహనాలపై ప్రమాదకరమైన, నిబంధనలకు విరుద్ధమైన హై ఇంటెన్సిటీ ఎల్ఈడి లైట్లు అమర్చుకున్న వాహనములపై ఈరోజు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగినదని., ఇతరులకు ఇబ్బంది కలిగించే తీవ్రమైన కాంతి అనధికారిక ఫాగ్ లైట్లు సవరించిన హెడ్లైట్లు చట్ట విరుద్ధమని తెలియజేశారు. బ్లూ లేదా తీవ్రమైన వైట్ లైట్లు నిషేధించబడ్డాయని తెల్లటి లేదా పసుపు రంగులో లైట్లు మాత్రమే చట్టబద్ధమని, మోటార్ వాహనము చట్టం ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా ఫాగ్ లైట్లు లేదా వైట్ లైట్లు వాడకంపై ఐదు వేల రూపాయల వరకు జరిమానా విధించవచ్చని తెలిపారు.ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశం ఎదురుగా వచ్చే వాహందారులకు ఇబ్బంది కలగకుండా ప్రమాదాలు నివారించడం కోసమని తెలియచేశారు. పై విషయమును గమనించి ప్రతి ఒక్క వాహందారులు స్వతహాగా మీ యొక్క వాహనమునకు బిగించిన ఎల్ఈడీ లైట్స్ ను తొలగించి కొంతమేరకు ప్రమాదములను అరికట్టడానికి తమ వంతు బాధ్యతగా ఉండగలరని తెలియజేశారు.

# అన్నదానానికి 75 బస్తాల బియ్యం అందజేత

**వలేటివారిపాలెం, పెన్ పవర్, ఫిబ్రవరి 6**

లింగసముద్రం మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన వారు మాలకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరిగే అన్నదానానికి 75 కట్టలు (25 కేజీల) బియ్యం బస్తాలను శుక్రవారం మాలకొండలో డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖరకు అందజేశారు. వరుసగా నాలుగు సంవత్సరాల నుండి మాలకొండ లక్ష్మీనరసింహస్వామి అన్నదాన కార్యక్రమానికి రామకృష్ణాపురం గ్రామం నుండి బియ్యంను గ్రామస్తులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి గ్రామస్తులు నుండి సేకరించి బియ్యాన్ని తీసుకురావడం అభినందనీయమని అన్నారు. మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి అన్నదాన కార్యక్రమానికి బియ్యంని అందజేసిన గ్రామస్తులకు ఆయన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ప్రసాద్,హెడ్ కుక్ ఏ.వెంకటేశ్వర్లు,



సుబ్బారావు, గ్రామస్తులు చప్పిడి కొండలరావు,బొచ్చు మధు,బొచ్చు మాల్యాద్రి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో రథోత్సవ పనులు ప్రారంభం



**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 6**

పొదిలిలో నిర్మ మహేశ్వర స్వామి ఆలయ రథోత్సవ పనులు ప్రారంభమయ్యాయి. శుక్రవారం నాడు రథోత్సవ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రథ నిర్మాణదాత సామంతపూడి నాగేశ్వరరావు, ఆలయ కమిటీ చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, మాజీ సర్పంచ్ డాక్టర్ స్వర్ణ గీత, మాజీ జెడ్పిటిసి కాటూరి వెంకట నారాయణ బాబు, వై వెంకటేశ్వర రెడ్డి, తానికొండ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వేగవంతం చేయాలి

**స్పెషల్ ఆఫీసర్ డిడిఓ శ్రీనివాసరెడ్డి**





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 6**

మండలంలోని కోవిలంపాడు గ్రామ సచివాలయాన్ని శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్ డిడిఓ శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయ రికార్డులను పరిశీలించి, సచివాలయ పరిధిలో నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పురోగతిని సమీక్షించారు.మహిళా పోలీస్ కుడుముల కళారాణి రెండు ఐడీ నెంబర్లలో 133 కుటుంబాలకు 131 కుటుంబాల సర్వే పూర్తి చేయగా, మొత్తం 734 కుటుంబాల్లో ఇప్పటివరకు 494 కుటుంబాల సర్వే మాత్రమే పూర్తయ్యిందని తెలిపారు. సర్వేను 100 శాతం పూర్తి చేసి ప్రభుత్వం నిర్దేశించిన గడువులో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే పంచాయతీ పరిధిలో తడి, పొడి, ప్రమాదకర చెత్తను వేర్వేరుగా హరిత రాయబారులకు అందించాలని, ఐవీఆర్ఎస్ కాల్స్కు ప్రజలకు సీఆర్పీల ద్వారా అవగాహన కల్పించాలని ఆదేశించారు. కోవిలంపాడులో ఐవీఆర్ఎస్ కాల్స్ కు ప్రస్తుతం 45 శాతం మాత్రమే పాజిటివ్ రావడంతో, 100 శాతం సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హరిత రాయబారుల పెండింగ్ జీతాలను పరిశీలించి బిల్లులు చెల్లించాలని పంచాయతీ కార్యదర్శి మనోజ్ కు సూచించారు అనంతరం 108 వాహనం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మనోజ్ కుమార్, వీఆర్వో జాన్ లిపి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభినందనీయులు

**టిడిపి టికెట్ ఇప్పించడం దగ్గర నుంచి తన గెలుపుకు కృషి చేయడమే కాకుండా గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న మంత్రి గొట్టిపాటి సహకారం మరువలేనిది -గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి.**






**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 6**

2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తనకు గిద్దలూరు తెలుగుదేశం పార్టీ టికెట్ ఇప్పించడమే కాకుండా, తన గెలుపుకు ప్రత్యక్ష, పరోక్షంగా సహకారం అందించడంతో పాటు గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ అభినందనీయులని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. కొమరోలు మండలం చింతలపల్లి పంచాయతీలోని కసినేపల్లె గ్రామ సమీపంలో 3.90 కోట్లతో నూతనంగా నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది .ఆ కార్యక్రమానికి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ కట్ట వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ,మార్కాపురం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రాజాబాబు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టర్ బి వెంకట శివరామిరెడ్డి, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు . ఆ సందర్భంగా రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ సబ్‌స్టేషన్ లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో తనకు గత 15 సంవత్సరాల నుంచి స్నేహ సంబంధాలు ఉన్నాయని తెలిపారు ఆయన సహకారంతో తన సొంత మండలం, సొంత గ్రామ సమీపంలో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు అయిందని ఆయన తెలిపారు. తాను విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయాలని కోరిన వెంటనే స్టేషన్ను మంజూరు చేయడమే కాకుండా నిధులు కూడా మంజూరు చేశారని, దీనితో గత నాలుగు మాసాల క్రితం సబ్ స్టేషన్కు భూమి పూజ జరిగిందని ఆ తరువాత సబ్ స్టేషన్ నిర్మాణం పనులు వేగవంతంగా జరిగాయని ఆయన తెలిపారు. కసినేపల్లి గ్రామ సమీపంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయటం వలన దాదాపు 10 గ్రామాలకు విద్యుత్ సరఫరా లో లో వోల్టేజ్ లేకుండా జరగటమే కాకుండా ప్రజలకు రైతులకు ఎంతో సౌకర్యం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. 2024 సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తనకు గిద్దలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టికెట్ రావడానికి, అనంతరం తాను శాసనసభ్యునిగా గెలుపొందటానికి రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేసిన సహాయ సహకారాలు మరువరానివని అంటూ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. తాను శాసనసభ్యునిగా ఎన్నికైనప్పటినుంచి నియోజక వర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యంగా విద్యుత్ సమస్యలను రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు తెలియజేస్తూ ఉన్నానని దీనితో ఆయన తాను అడిగిన ప్రతి సమస్యను తన సమస్యగా భావించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. దర్శి నియోజకవర్గంలో గిద్దలూరు నియోజకవర్గాన్ని తన సొంత నియోజకవర్గంలో భావించి గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి మరింత సహాయ సహకారాలు అందించాలని శాసనసభ్యులు అశోక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కొమరోలు మండలం అల్లినగరం గ్రామ సమీపంలో 220 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్ను మంజూరు చేయాలని తాను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ను కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి గొట్టిపాటి ఆశీస్సులతో త్వరలో అల్లినగరం గ్రామ సమీపంలో 220 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు కాగలదని ఆయన తెలిపారు .రాష్ట్ర మంత్రివర్గంలో గొట్టిపాటి రవికుమార్ కు ప్రత్యేక స్థానం ఉన్నదని, ఆయన సారథ్యం వహిస్తున్న విద్యుత్ శాఖ అభివృద్ధికి ,ప్రజలు, రైతుల సమస్యల పరిష్కారానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎంతో కృషి చేస్తున్నారని దీనితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లుగా అని తెలిపారు. గిద్దలూరు ను రెవెన్యూ డివిజనల్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని తన విజ్ఞప్తిని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని ,ఆ కోరిక కూడా త్వరలో తీరను న్నదని అశోక్ రెడ్డి ప్రజల హర్షధ్వనాల మధ్య పేర్కొన్నారు. వ్యవసాయ ఆధారిత నియోజకవర్గంగా పేరు పొందిన గిద్దలూరు నియోజకవర్గానికి వెలుగొండ ప్రాజెక్టు జలాలు అందించేందుకు కృషి చేయాలని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఆ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ కట్ట వెంకటేశ్వర్లు, మార్కాపురం ఆపరేషన్ ఈ ఈ బీవీ నాగేశ్వరరావు, కన్స్ట్రక్షన్ ఈఈ ఎం నాగేశ్వరరావు, గిద్దలూరు ఆపరేషన్ డి ఈ ఈ బి వై శేషగిరిరావు ,కన్స్ట్రక్షన్ డిఇ సత్యనారాయణ ,కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు, విద్యుత్ శాఖ సిబ్బంది, కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి, పలు శాఖల అధికారులు, సిబ్బంది ,కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, కొమరోలు సహకార సంఘం చైర్పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి, ఎడమ కళ్ళు సహకారం సంఘం అధ్యక్షులు బిజ్జం రవీంద్రారెడ్డి,గిద్దలూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్లు బిజ్జాలతిరుమలరెడ్డి ,షేక్ హసీనా ,గజ్జలకొండ నారాయణ ,కొమరోలు వార్డ్ మెంబర్ షేక్ సుభాని, మండల టిడిపి నాయకులు వీరం రెడ్డి శంకర్ రెడ్డి, ముత్తుముల ఎల్లారెడ్డి తోపాటు తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి పార్టీ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లి అమ్మవారికి వైభవంగా అభిషేకం పల్లకి సేవ



**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 6**

కందుకూరు గ్రామ దేవత ఆది పరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ఎంతో వైభవంగా అభిషేకం, పల్లకీసేవ వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు అమ్మవారి అభిషేకం అనంతరం అమ్మవారిని వెండి కిరీటంతో కన్నుల పండుగగా అలంకరించారు. అనంతరం కుంకుమ పూజ, అష్టోత్తరం నిర్వహించారు. పోరూరి మురళీకృష్ణ ధర్మపత్ని గాయత్రి, కుమార్తె వర్షిని ఉభయదాతలుగా వ్యవహరించారు. రాత్రి అమ్మవారి పల్లకి సేవ ఎంతో వైభవంగా జరిగింది. అమ్మవారి పల్లకి సేవ ముందు పడమటిపాలెం వారు, శ్రీ నటరాజనాస్య మండలి సరస్వతి నిలయం వారు కోలాటం ప్రదర్శించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ముగ్గురు జూదరులు అరెస్ట్



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 06**

ఒంగోలు మున్సిపాలిటీ పరిధిలోని కేశవరాజు కుంట శివారులో కోతముక్క పేకాట ఆడుతున్న ముగ్గురిని టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ సిఐ యు. సుధాకర్ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. వారి వద్ద నుండి రూ 9070 లు, మూడు మోటార్ సైకిళ్లు స్వాధీన పరుచుకొని ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు తెలిపారు. పేకాట శిబిరం పై దాడిలో ఎస్సై సుదర్శన్, ఏఎస్ఐ మహబూబ్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

## గంటలవ్యవధిలో మిస్సింగ్ కేసును చేదించిన గుడ్లూరు పోలీసులు

**బాలుడుని తల్లిదండ్రులకు అప్పగింత**




**గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 06:**

మండలంలోని చేవూరు గ్రామ సమీపంలో ఉన్న రామదూత ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న 5వ తరగతి విద్యార్థి వట్టికాళ్ల సాయిశివ తప్పిపోగా, ఫిర్యాదు అందిన గంటల వ్యవధిలోనే గుడ్లూరు పోలీసులు కేసును చేదించిన సంఘటన శుక్రవారం జరిగినది. ఎస్సై వి.వెంకట్రావు చెప్పిన వివరాల ప్రకారం కావలి రూరల్ మండలం వైకుంఠపురం గ్రామానికి చెందిన వట్టికాళ్ల సాయిశివ మండలంలోని చేవూరు గ్రామ సమీపాన ఉన్న రామదూత ఆశ్రమ పాటశాలలో ఐదవ తరగతి చదువుతూ, శుక్రవారం ఉదయం స్కూల్ నుండి ఎవ్వరికీ చెప్పకుండా వెళ్లిపోయారన్నారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులైన కృష్ణమూర్తి, స్వరూప లు గుడ్లూరు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు ఇవ్వగా, వెంటనే స్పందించిన పోలీసులు మిస్సింగ్ బాలుడు కోసం వెతుకులాట ప్రారంభించగా, రుద్రకోట సమీపంలో ఉన్న అయ్యప్పస్వామి గుడి దగ్గరలో తిరుగుతుండగా కానిస్టేబుల్ ప్రసాద్ (పీసీ 807) గమనించి, బాలుడును గుర్తించి స్టేషన్ కు తీసుకొని వచ్చారు. అనంతరం వారి యొక్క తల్లిదండ్రులకు అప్పగించి, బాలుడికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించడమైనదని ఎస్సై వెంకట్రావు తెలిపారు. ఫిర్యాదు ఇచ్చిన వెంటనే పోలీసులు స్పందించి, బాలుడుని పట్టుకొని, అప్పగించడంపై బాలుని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

**కొనకనమిట్ల పెన్ పవర్ ఫిబ్రవరి 6 :**

రేషన్ షాపుల్లో నిత్యవసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, జవాబుదారితనం ఉండాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు.శుక్రవారం చిన్నారికట్ల గ్రామంలోని రేషన్ దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రేషన్ దుకాణంలోని రికార్డులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్,లబ్ధిదారులకు సరుకులు సక్రమంగా పంపిణీ చేయడం లేదన్న సమాచారంతో తనిఖీ చేపట్టినట్లు తెలిపారు.తనిఖీ సమయంలో రేషన్ దుకాణంలో కొన్ని అవకతవకలు బయటపడటంతో ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.దీంతో సంబంధిత దుకాణంపై 6ఏ కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ తనిఖీల్లో జాయింట్ కలెక్టర్ వెంట రెవెన్యూ అధికారులు,ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పాల్గొన్నారు.



## లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమించాలి

**-సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్**

**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 6**

కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఫలితాలుగా మార్చే నాలుగో లేబర్ కోట్లను రద్దయ్యేంతవరకు పోరాటాలు నిర్వహించాలని పామూరు సిఐటియు మండల కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్లో సిఐటియు మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి నుండి కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాడే సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోర్డ్ గా మార్చి కార్మికులకు వెట్టి బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 2025 సీట్ చట్టం విద్యుత్ సావరణ చట్టం ఈ చట్టాలలో వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు రైతులకు కార్మికులకు ప్రజలకు నష్టం కలిగించే ఈ నాలుగు చట్టాలపై దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు రైతు సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు మాజీ జిల్లా నాయకులు




సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ 2026, 27 బడ్జెట్లో కార్మికులకు నష్టంగా, కార్పొరేట్లకు లాభంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి రాజ్యం, వాణి, మధ్యన భోజన రాజ్యం, వీఆర్ఏ సంఘం షేక్ మస్తాన్, పంచాయతీ కార్మికులు ప్రకాశం, మాల కొండయ్య, బాలయ్య , ఆశా వర్కర్, జీ. ఇలీషమ్మ, సివిల్ సప్లై సురేష్, ఆటో రామచంద్ర, ఆర్టిసి పిచ్చిరెడ్డి , స్వచ్ఛభారత్ కార్మికులు బాలయ్య, సొసైటీ అధ్యక్షులు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లూరు సర్కిల్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన నరేష్ కుమార్

**పుష్పగుచ్ఛం అందజేసిన ఎస్సై వెంకట్రావు**




**గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 06:**

గుడ్లూరు సర్కిల్ నూతన సీఐగా డి.నరేష్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన సీఐ నరేష్ కు స్థానిక ఎస్సై వెంకట్రావు పుష్పగుచ్ఛం అందజేసి సాదరస్వాగతం పలికారు. అనంతరం స్థానిక పోలీస్ సిబ్బందితో సీఐ పరిచయ కార్యక్రమం నిర్వహించి, సిబ్బందికి విలువైన పలు సూచనలు చేశారు. గతంలో ఇక్కడ సీఐగా విధులు నిర్వహించిన జీ.మంగారావు ఐజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయగా, తాడేపల్లిలో సీఐగా బాధ్యతలు నిర్వహిస్తూ, బదిలీపై గుడ్లూరు సర్కిల్ కు నరేష్ కుమార్ వచ్చారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలు (మట్కా, జూదం, కోడిపందాలు) తదితరాలతో పాటు ట్రాఫిక్ సమస్యలు వంటివి అరికట్టేందుకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. వీటితో పాటు చట్ట వ్యతిరేక చర్యలపై నిఘా పెంచుతామని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని నూతన సీఐ స్పష్టం చేశారు.

## మార్చి 24 న జాతీయ లోకదాలత్

**ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్**





**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 6**

మార్చి 14 వ తేదీన జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేవిధంగా కక్షిదారులకు అవగాహన కల్పించాలని గిద్దలూరు న్యాయవాదులతో శుక్రవారం జరిగిన సమీక్ష సమావేశం లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ఏ. ఓంకార్ తెలియజేశారు. తద్వారా విలువైన సమయమును,ధనమును ఆదా చేసుకొని, అప్పీలు లేని అవార్డును పొందాలని ఈ సందర్భంగా జడ్జి కక్షిదారులకు హితవు పలికారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు అన్ని రకముల సివిల్ కేసులు, భరణం, గృహహింస, చెక్ బౌన్స్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులను , రాజీ చేసుకోవలసినదిగా జడ్జి కక్షిదారులకు పిలుపునిచ్చారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె. భరత్ చంద్ర మాట్లాడుతూ గిద్దలూరులోని రెండు కోర్టుల యందు అన్ని రకముల సివిల్ , క్రిమినల్ కేసులు భారీ సంఖ్యలో పెండింగ్ లో ఉన్నందున కక్షిదారులు ముందుకు వచ్చి, తమ కేసులను రాజీ చేసుకొని, ప్రశాంత జీవితము గడపాలని జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం కార్యదర్శి ఏ. తిరుమల ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు వల్లెల. వెంకటరామిరెడ్డి,ఎం. హజరాంబి, ఎస్. వి. చలపతిరావు, పి. రాజశేఖర్ రెడ్డి, బి. వెంకటేశ్వరరావు,యు. మల్లికార్జునరావు,ట్రెజరర్. యం. రంగారెడ్డి, ఏ. కేశవరావు,కె. రవి ప్రకాష్ బాబు, డి. సంగీతరావు,కె. పోలయ్య, సిహెచ్. పోలయ్య,బి.ఐజాక్, జూనియర్ న్యాయవాదులు బి .రాజ్ కుమార్ నాయక్ , ఎం. ప్రభాకర్ రెడ్డి, శ్రీరామ్ ఉదయ్, డి. కేశవ, డి. సిద్దయ్య, జె.రంగమోహన్, పి.లావణ్య,జి. ఆనంద్ కుమార్ ,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

## 7న కొమరోలు మండలంలోని ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి కార్యక్రమం పై శిక్షణ తరగతులు

**కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం**

**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 6**



విద్యాంజలి కార్యక్రమం పై కొమరోలు మండలంలోని ప్రభుత్వ ,ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఈనెల ఏడవ తేదీ శనివారం కొమరోలులోని ప్రభుత్వం పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లుగా కొమరోలు మండల విద్యాశాఖ అధికారి 2 బొర్రా వెంకటరత్నం తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుక ఆదేశాల మేరకు ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు , ఎస్ఎంసి చైర్మన్ ,ఎన్జీవో (దాత) తప్పకుండా శిక్షణ తరగతులకు హాజరై విద్యాంజలి కార్యక్రమం పై అవగాహన కల్పించుకోవాలని కోరారు.శిక్షణ తరగతులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ చైర్మన్ శివ నాగేశ్వరరావు ,రిసోర్స్ పర్సన్ ఎం పిచ్చయ్య ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి కార్యక్రమం పై శిక్షణ ఇస్తారని ఆయన తెలిపారు.కావున మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా శిక్షణా తరగతులకు హాజరై విద్యాంజలి కార్యక్రమము పై అవగాహన పొందాలని వెంకటరత్నం కోరారు.

## పామూరు నుండి మార్కాపురంకు బస్సు సౌకర్యం కల్పించాలి

**సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్**

**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 6**

మండల కేంద్రమైన పామూరు నుండి మార్కాపురం జిల్లాకు బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ అన్నారు. శుక్రవారం విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒంగోలు నుండి మార్కాపురం జిల్లాగా మారిన తరువాత కూడా పామూరు డైరెక్ట్ మార్కాపురం బస్ సర్వీసులు లేకపోవడంతోటి ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పామూరు నుండి కనిగిరి,పొదిలి వెళ్లి అక్కడ నుండి మార్కాపురం వెళ్ళవలసి వస్తుందని మండల ప్రజలు, ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. పామూరు నుండి మార్కాపురం కు ఉదయం ఒక సర్వీస్ మధ్యాహ్నం ఒక సర్వీస్ , రెండు సర్వీస్ లైన్ ఏర్పాటు ఈ సమావేశంలో పోతల ప్రభాకర్ ఆర్టీసీ అధికారులను కోరారు.




# అల్లినగరం గ్రామంలో వైసీపీ నేతలకు ఘన స్వాగతం

## గ్రామం వెలుపల స్వాగతం పలికి మేళ తాళాలతో పూల వర్షం కురిపిస్తూ వేదిక వద్దకు చేర్చిన అల్లినగరం గ్రామ వైసీపీ నేతలు కార్యకర్తలు.

**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 6**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చేరుకున్న గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి, బేస్తవారిపేట మండల పరిషత్ అధ్యక్షులు ఓ సూరారెడ్డి కొమరోలు వైసిపి నాయకులు జడ్పిటిసి సభ్యులు సారే వెంకటనాయుడు ,మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెండ్ల వెంగయ్య చౌదరి , మండల వైసీపీ కన్వీనర్ మేదిగ రవికుమార్ తదితర నేతలకు అల్లినగరం గ్రామంలో ఘన స్వాగతం లభించింది .వైసీపీ నేతల రాకను దృష్టిలో ఉంచుకొని ఆ గ్రామ సర్పంచ్ వైసీపీ నేత విశ్వరూపం, ఎంపిటిసి సభ్యులు జాజం వెంకటరమణ ,గోల్కొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘన స్వాగతానికి ఏర్పాటు చేశారు .నేతలకు అల్లినగరం గ్రామ వెలుపల ఘన స్వాగతం పలికి మేళతాళాలతో కుల వర్షం కురిపిస్తూ వేదిక వద్దకు తరలించుకు వెళ్లారు .ఆ కార్యక్రమానికి సర్పంచి బంగారు రత్నాలు అధ్యక్షత వహించగా గిద్దలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి ,బేస్తవారిపేట మండల పరిషత్ అధ్యక్షులు ఓ సూరారెడ్డి ,కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు ,కొమరోలు మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి, కొమరోలు మండల వైసీపీ కన్వీనర్ మేరీగ రవికుమార్ ,తాటిచెర్ల మాజీ సర్పంచులు బాదం వేణుగోపాలరావు, అలెగ్జాండర్, జిల్లా వైసీపీ ప్రచార కమిటీ సమన్వయకర్త చెదుళ్ళ రమణారెడ్డి, జే ఎస్సీ కన్వీనర్ మోహన్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొనగా, వేదికపై నేతలకు పూలమాలలతో సన్మానం





చేశారు .ఆ సందర్భంగా కుందూరు నాగార్జున రెడ్డి ఆ గ్రామ వైసీపీ కమిటీ సభ్యులకు, అనుబంధ విభాగాల సభ్యులకు ,క్రియాశీలక సభ్యులకు పార్టీ అభ్యున్నతి తదితర అంశాలపై పలు సూచనలు సలహాలు ఇచ్చి దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొమరోలు మండలంలోని అల్లినగరం గ్రామం వైసిపి స్థాపించిన ప్రారంభం నుంచి వైసీపీకి కంచుకోటగా ఉంటూ ప్రత్యేక స్థానాన్ని పొందుతున్నదని అన్నారు రాబోవు ఎన్నికల్లో తమ ప్రభుత్వం అధికారంలోనికి రావడం తధ్యమని ,తాను శాసనసభ్యునిగా ఎన్నికైన వెంటనే అల్లినగరం గ్రామానికి ప్రత్యేక గుర్తింపు ఇచ్చి గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. గోల్కొండ బ్రదర్స్, బంగారు కుటుంబం మధ్య విడదీయరాని బంధం ఏర్పడిందని ,సదరు బంధం రోజురోజుకు గట్టిపడుతూ ఉంటుందని తద్వారా వైసిపి పార్టీ అభ్యున్నతికి, గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి జరుగుతుందని అన్నారు. జడ్పిటిసి వెంకట నాయుడు మాట్లాడుతూ మండల స్థాయి, నియోజకవర్గ స్థాయిలో ఎప్పుడు ఎలాంటి పార్టీ కార్యక్రమాలు జరిగినా అల్లినగరం గ్రామా నుంచి పెద్ద ఎత్తున నేతలు కార్యకర్తలు హాజరవుతూ పార్టీ కార్యక్రమాలు విజయవంతం అవుటలో కీలకపాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ కమిటీ అనుబంధ విభాగాల సభ్యులు సమన్వయంగా పనిచేస్తూ వైసీపీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు .ఆ కార్యక్రమంలో ఆ గ్రామ వైసీపీ నాయకులు గోల్కొండ అబ్దుల్ సుభాన్ ,చాంద్ బాషా ,సత్తార్ ,మజీద్, నాయబ్ రసూల్, రహమతుల్లా ,గఫూర్ తోపాటు అల్లినగరం గ్రామపంచాయతీలోని పలు గ్రామాల నుంచి తరలివచ్చిన వైసీపీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కుందూరు నాగార్జున రెడ్డి తదితర వైసిపి నేతలు చింతల పల్లె ,నల్లగుంట్ల, దద్దవాడ గ్రామాలలో జరిగే కార్యక్రమాలలో పాల్గొనేందుకు తరలి వెళ్లారు. ఆ సందర్భంగా నేతలకు చింతలపల్లి, నల్లగుంట్ల, దద్దవాడ గ్రామ పంచాయతీలకు చెందిన వైసిపి నేతలు ,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

# ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి : డిడిఓ శ్రీనివాసరెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 6**

మండలంలోని కోవిలంపాడు గ్రామ పంచాయతీలో ఇంటి పన్ను వసూళ్ల పురోగతిని మండల స్పెషల్ ఆఫీసర్ మరియు డిడిఓ శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో టాక్స్, నాన్ టాక్స్ కలిపి మొత్తం 542 ఇళ్లకు గాను కేవలం 111 ఇళ్ల నుంచే ఇంటి పన్ను వసూలు చేయడం జరిగిందని, ఇది కేవలం 12.50 శాతం మాత్రమేనని తెలిపారు.మొత్తం రూ.3,35,718 ఇంటి పన్ను లక్ష్యానికి గాను ఇప్పటివరకు కేవలం రూ.41,901 మాత్రమే వసూలు చేశారని పేర్కొన్నారు. మిగిలిన ఇంటి పన్ను బకాయిలను వెంటనే వసూలు చేసి 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా స్వర్ణ పంచాయతీ మొబైల్ యాప్ ద్వారానే ఇంటి పన్ను వసూళ్లు చేయాలని ఆదేశించారు. ఇంటి పన్ను వసూళ్ల పరిశీలన అనంతరం గ్రామంలోని వాటర్ ట్యాంకును, మురికి కాలువను పరిశీలించారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వాటర్ ట్యాంకును క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, తాగునీటి నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. మురికి కాలువలో నీరు వెళ్ళేటట్టు శుభ్రం చేయించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మనోజ్ కుమార్, డిజిటల్ అసిస్టెంట్ చిరంజీవి, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నూతన సిసి రోడ్లు ప్రారంభం

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యే ముత్తముల అశోక్ రెడ్డి





**పెన్ పవర్, కంభం ఫిబ్రవరి 6**

నూతనంగా ఏర్పాటు చేసిన సిసి రోడ్లను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కలెక్టర్ రాజబాబు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు .కంభం మండలంలోని తురిమెళ్ళ గ్రామంలో ఏర్పాటు చేసిన సిసి రోడ్లను ప్రారంభించడం జరిగింది .అలాగే నర్సిరెడ్డిపల్లికి వెళ్లే రహదారికి భూమి పూజ కూడా చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా రోడ్లు కరెంటు సరఫరా సమస్యలు లేకుండా చేస్తున్నదని ప్రజలకు భరోసా ఇచ్చారు. కాగా తమ ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలిపారు. గ్రామస్థాయిలలో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే అశోక రెడ్డిని గ్రామస్తులతోపాటు అభినందించారు. అంతకుముందు గ్రామ సర్పంచ్ తో పాటు అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎల్కోట గ్రామంలో ఎన్నో ఏళ్లుగా సరైన రోడ్డు మార్గం లేక ఇబ్బంది పడుతున్న ప్రజల మన్నికను గమనించి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మంజూరు చేయించిన ఎల్కోట నుండి ఒంగోలు వెళ్లే రహదారి వరకు 5 కోట్లతో నూతన రహదారిని ప్రారంభించడం జరిగింది. కాగా ఈ ప్రాంత సమస్య పరిష్కారమైందని ఈ ప్రాంత వాసులు ఆనందం వ్యక్తం చేశారు అంతకుముందు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు .ఈ కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోలార్ ప్యానల్స్ నాసిరకం

## నాణ్యమైన సోలార్ పరికరాలు అందించాలి

## వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 6**



గిరిజనుల ఉన్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయమని, సోలార్ ప్యానల్ విషయంలో సంబంధిత నాయకులు కాంట్రాక్టర్లు అవినీతికి పాల్పడుతున్నారని ఇటువంటి వాటిని అడ్డుకోవాలని, వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయనపాత్రి కేయుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో సైతం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే సోలార్లను మంజూరు చేశారని, వాటి కాలపరిమితి 25 సంవత్స రాలు ఉంటాయని, అవి నాశనం కావడం వల్లనే ప్రస్తుతం రెండవసారి మంజూరు చేశారని అన్నారు.ఇప్పుడు కూడా నాసిరకపు సోలార్ వ్యవస్థను రూపొందించారని విద్యుత్ శాఖ మాత్యులు ఈ విషయమై దృష్టి సారించాలని ఆయన కోరారు. ప్రజలకు మీరు మంచి చేస్తున్నారని కానీ సంబంధిత ఇన్చార్జి కాంట్రాక్టర్ నాసిరకపు వస్తువులు మంజూరు చేసి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని,ఈ విషయమై దృష్టి సారించాలని ఆయన కోరారు. గతంలో ఇదేవిధంగా కాసులకు కక్కుర్తి పడి ప్రచార ఆర్భాటాలకు నాసిరకమైన పరికరాలు వినియోగించడం వల్లనే పట్టుమని 12 నెలలలోనే అవి పని చేయడం మానివేశాయని అన్నారు. వాటి బవితవ్యం 25 సంవత్సరాలు ఉంటుందని, ఇంత త్వరగా నాశనం అయ్యాయంటే నాణ్యత లోపాలను పరిశీలించాలన్నారు. పాలుట్లలో వైసీపీ హయాంలో 42 లక్షలతో సచివాలయ నిర్మాణాలు, జె జె వై స్కీముల కింద 29 లక్షలతో జలజీవన మిషన్ తో త్రాగునీరు, 25 లక్షలతో సిసి రోడ్లు, 15 లక్షలతో రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు. నాడు నేడు క్రింద 20 లక్షలతో పాఠశాలల ఆధునీకరణ పద్ధతులతో పాటు, ప్రస్తుతం జడ్పీ గ్రాంట్ నిధుల క్రింద ఏడు లక్షలతో రోడ్డు నిర్మాణాలకు అనుమతి తీసుకున్నామన్నారు. పాలుట్ల ప్రజల అభివృద్ధి కోసం శాశ్వత కార్యక్రమాలను నిర్వహించిన ఘనత వైఎస్ఆర్సిపి కి మాత్రమే దక్కుతుందన్నారు. పాలుట్ల ప్రజల అభివృద్ధి కోసం శాశ్వతమైన కార్యక్రమాలు నిర్వహించి పాలుట్లను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేసిన ఘనత జగనన్నకు మాత్రమే దక్కిందన్నారు. అలాగే పాలుట్ల అభివృద్ధి కోసం ఢిల్లీలోని కేంద్ర అటవీ శాఖ మంత్రి ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ జ్యుయల్ వరం ను ప్రత్యక్షంగా కలిసి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరినట్లు ఆయన తెలియజేశారు. గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలు పరిష్కరించాలని ఆయనతోపాటు కేంద్ర అటవీశాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ కు సైతం వినతిపత్రాలు అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పాలుట్ల రోడ్డు నిర్మాణానికి గతంలో సైతం వినతిప పత్రాలు అందజేశామని అధికారులు మాత్రం స్పందించడం లేదని, ఈ ప్రాంతంలో ఇష్టకామేశ్వరి ఆలయానికి రోడ్డు నిర్మాణం, త్రాగునీటి అవసరాలకు బోర్లను ఏర్పాటు చేసిన ఘనత వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి మాత్రమే దక్కింది అన్నారు. దశబ్దాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న 40 ఇయర్స్ ఇండస్ట్రీ ప్రభుత్వం ఏనాడైనా రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి కోసం పనిచేసి ఉంటే పత్రిక ముఖంగా తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏ కుల ముసలారెడ్డి, సేనా రెడ్డి,బుజ్జి,కొప్పర్తిచిన ఓబులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి పై అవగాహన కలిగి ఉండాలి

## ఏపిఎం లక్ష్మీనారాయణ




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 6**

గ్రామ మండల సమఖ్యా సంఘాలు గ్రామ అభివృద్ధిపై అవగాహన కలిగి ఉండాలని ఏపీఎం లక్ష్మీనారాయణ అన్నారుమండల కేంద్రంలోని సి.ఎస్.పురం వెలుగు కార్యాలయంలో డ్వాక్రా సంఘాల సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామఖ్య సంఘాలు, మండల సమాఖ్యలు, సబ్ కమిటీలు, చిన్న సంఘాలు, బ్యాంకులు, ఈ-నారీలు, సీఆర్పీలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఆదర్శ గ్రామ లక్ష్యాన్ని సాధించేందుకు మార్పు ప్రణాళికలు ఎంతో కీలకమని తెలిపారు. ఆరోగ్య శాఖ, విద్యా శాఖ సేవలు, సురక్షితమైన కాన్పులు, డ్రాప్ అవుట్స్ తగ్గింపు, చైల్డ్ లేబర్ నివారణ, వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు, అలాగే ఎంజీఎన్ఆర్జీఎస్, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాలు, నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజాభాగస్వామ్యం ప్రతి గ్రామ అవసరాలను గుర్తించి ర్యాంకుల వారీగా గ్రామ ప్రణాళికలు డ్వాక్రా సిబ్బంది ఏపీవో లక్ష్మీనారాయణ సమక్షంలో గ్రామాల అవసరాల ఆధారంగా ప్రణాళికలను తయారు చేశారు ఈ కార్యక్రమంలో మండల సమఖ్య అధ్యక్షురాలు బంగారం, సుబ్బమ్మ, సి సి లు కాశయ్య, ఐ మస్తాన్ రెడ్డి, యం వి నారాయణమ్మ, అకౌంటెంట్ సువార్తమ్మ, వివో ఈసీలు వివోఏలు హాజరయ్యారు.

# మహిళలు నూతన క్రిమినల్ చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి

## సర్కిల్ ఇన్స్పెక్టర్ యం. శ్రీనివాసరావు, సబ్ ఇన్స్పెక్టర్. కే. అనూక్.

**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 6**

ప్రజల భాగస్వామ్యంతోనే నేరాల నియంత్రణ సాధ్యం. ప్రకాశం, మార్కాపురం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్. ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ సూచన మేరకు పామూరు పోలీస్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన కార్యక్రమం శుక్రవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ యం. శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు చట్టాలపై స్పష్టమైన అవగాహన కల్పించడం, మహిళల భద్రతను మరింత బలోపేతం చేయడం, నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమణి సీఐ. యం. శ్రీనివాసరావు అన్నారు. మహిళల భద్రత, సైబర్ భద్రత, ఆన్లైన్ మోసాలు, రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళలపై నేరాలు, అనధికార చిట్టీలు, మాదకద్రవ్యాలు వలన అనర్థాలు మరియు వాటికి సంబంధించిన చట్టపరమైన రక్షణలపై మహిళలకు సీఐ. యం. శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. ఎస్ఐ. కే. అనూక్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న నేరాలపై కఠిన చట్టాలు అమల్లో ఉన్నాయని, ఎలాంటి సమస్య ఎదురైన వెంటనే పోలీసులను సంప్రదించాలని ఆయన సూచించారు. మహిళల



భద్రత కోసం ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు, అత్యవసర హెల్ప్లైన్లు, చట్టపరమైన హక్కులపై ఆయన వివరించారు. సైబర్ నేరాల విషయంలో ఆన్లైన్ మోసాలు, ఫేక్ లింకులు, ఓటిపి మోసాలు, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అనుమానాస్పద కాల్స్ లేదా లింకులకు స్పందించవద్దని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని ఎస్ఐ. కే. అనూక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యాశాలలో యస్సి కమిషన్ సభ్యులు విచారణ



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 6**

పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో గత మూడు సంవత్సరాల నుండి పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తున్న బుజ్జి,సుమలత అనే ఇద్దరు మహిళలు తమను విధుల నుండి అర్ధాంతరంగా తొలగించారనిఫిర్యాదుచేయడంతో యస్సి కమిషన్ సభ్యులు పాకనాటి గౌతమ్ రాజు శుక్రవారం విచారణ చేపట్టారు. వైద్యాశాలలో పనీ చేసిన సమయంలో జీతాలు కూడా ఇవ్వకుండా తమకు అన్యాయం చేసారని, వైద్యశాల యాజమాన్యంపై ఈ నెల 3వ తేదీన రాష్ట్ర ఎస్సి కమిషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ఎస్సి కమిషన్ సభ్యుడు పాకనాటి గౌతమ్ రాజు శుక్రవారం వైద్యశాలలో విచారణ చేపట్టారు.వైద్యశాల సూపరిడిండెంట్ డాక్టర్ దేవర యదిద్యను అడిగివివరాలు తెలుసుకున్నారు.బాధితులతో మాట్లాడి వారి నుండి వివరాలు సేకరించారు..ఈ సందర్భంగా గౌతమ్ రాజు మాట్లాడుతూ బాధిత మహిళలకు జరిగిన అన్యాయాన్ని పూర్తి స్థాయిలో లిఖితపూర్వకంగా వివరణ తీసుకున్నామని చెప్పారు.ఈ విషయాన్ని ఎస్సి కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకొని వెళ్లి బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ముందుగా వైద్యశాలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మ నాయక్,డిప్యూటీ డి యం హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాసరావు,తహసీల్దార్ మంజునాద్ రెడ్డి,జనసేన నాయకులు ఆకుల రమేష్,ఖలిల్,ఇలియజ్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై

## మంత్రి గొట్టిపాటి రవికి వినతి




**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 6**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికి శుక్రవారం గిద్దలూరులో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, డిస్కం సంస్థల్లో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకపోవడం, తగిన వేతనాలు అందకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వినతి పత్రంలో ముఖ్యంగా విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, 2026 పీఆర్సీని కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని, 2025 అక్టోబర్ 17న ఏ పి పవర్ జేఏసీతో కుదిరిన ఒప్పందం ప్రకారం కనీస వేతనాన్ని రూ.25,000గా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఏ పిగైఈ ఎన్ సీఈఓ, ఎపి ట్రాన్స్కో ఎపి డిస్కమ్ , పరిధిలో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులు 24ఇ7, 365 రోజులు నిరంతర సేవలు అందిస్తున్నప్పటికీ తగిన గుర్తింపు, భద్రత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై మంత్రి గొట్టిపాటి రవి సానుకూలంగా స్పందించి, వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# జగన్ మారినట్టేనా సామాన్యులకు దొరకని అపాయింట్ మెంట్

**గుంటూరు, ఫిబ్రవరి 6, పెన్ పవర్:**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని గుర్తించాలి. తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి వచ్చి కలసి ఫొటోలు దిగి స్టేటస్ గా పెట్టుకున్న వారికే పదవులు ఇవ్వకుండా గ్రామాల్లో ఎవరు నిజంగా కష్టపడుతున్నారు? ఎవరికి జనంలో బలం ఉందన్నది చూడాలి. అది తెలుసుకోవాలంటే కేవలం కోటరీమీదనో.. స్థానిక నాయకుల మీదనో ఆధారపడితే మళ్లీ చరిత్ర పునరావృతమవుతుంది. ఎందుకంటే నాడు జరిగిన తప్పులే మళ్లీ జరగకుండా ఉండాలంటే పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం పెరగాలని కోరుకుంటున్నారు. సుదూర ప్రాంతాల నుంచి జగన్ ను తాడేపల్లి కార్యాలయానికి కలవడానికి వచ్చిన వాళ్లకు ఇప్పటికీ జగన్ అపాయింట్ మెంట్ దొరకడం లేదు.జగన్ బయటకు వెళితే కార్యకర్తలు బాగానే వస్తున్నారు. వారు వస్తున్నది కూడా యాభై శాతం జగన్ మీద అభిమానం అయితే..మిగిలిన యాభై శాతం స్థానిక నాయకుల మీదన్న విషయం గుర్తుంచుకోవాలంటున్నారు. వైసీపీలో లో ఎప్పుడు నిజంగా కష్టపడే వాడికి ఫలితం దక్కేది ఎప్పుడంటూ సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి నియోజకవర్గంలోనూ రెండు మూడు వర్గాలున్నాయి. మాజీ ఎంపీ వర్గం, మాజీ ఎమ్మెల్యే వర్గం, జగన్ కి వ్యక్తిగత పరిచయం అని చెప్పుకునే మరొక వర్గం ఇలా మూడు గ్రూపులుగా అన్ని గ్రామాల్లో విడిపోయి తమ వర్గాల వారికి పదవులు ఇప్పించుకోవడానికి తీవ్రంగానే ప్రయత్నిస్తున్నారుపార్టీ పదవుల నుంచి అన్నీ వారు చెప్పిన వారికే నాయకత్వం కూడా ఇస్తుండటంతో అసలైన, సిసలైన కార్యకర్త మాత్రం డీలా పడిపోయాడు. నియోజకవర్గ పదవులు వేసే క్రమంలో మూడు వర్గాల మధ్య విభేదాలు నెలకొన్నాయి. దీంతో మూడు గ్రూపులుగా విడిపోయి నియోజకవర్గాల్లో వైసీపీ కార్యకర్తలు క్రాస్ రోడ్స్ లో ఉన్నారు. జగన్ వచ్చినప్పుడు అందరూ కలసి కట్టుగా కనిపిస్తున్నా ఆ తర్వాత మాత్రం ఎవరికి వారే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఎవరికి ఏ పదవి ఇవ్వాలని అనుకున్న దానికి ఇద్దరు ముగ్గురు పోటీ పడుతున్నారు. కార్యకర్తల అభీష్టాన్ని తెలుసుకొని ఇస్తే ప్రజాస్వామ్య బద్ధంగా ఎంపిక చేస్తే ఫలితం ఉంటుంది. అంతే తప్ప ఎవరో సిఫార్సుతో పదవులు ఇస్తే పార్టీ అధికారంలోకి రావడం కష్టమే. ఇప్పటికైనా జగన్ తెలుసుకోవాలి.



03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# మహాశివరాత్రి మహోత్సవముకు దద్దాలకు ఆహ్వానం.



**పామూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 6**
నియోజకవర్గం వైయస్ ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పీసీపల్లి మండలం పార్టీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల15వ తేది మహాశివరాత్రి సందర్భముగా పీసీపల్లి మండలం పెదఇర్లపాడు శివాలయంలో జరుగు మహోత్సవముకు మరియు శివాలయం ముఖద్వారం వద్ద నిర్మించిన షెడ్డు నిర్మాణాన్ని ప్రారంభించడానికి ఆహ్వానించి, ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ను దుశ్శాలువ తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపవరపు బొర్రారెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,బద్దెల లక్ష్మణ్ రెడ్డి, మైల కొండయ్య, బొడ్డుబోయిన వెంకటేశ్వర్లు, సూర మాల్యాద్రి రెడ్డి ,గోడి నారాయణరెడ్డి , సైకం ఏడుకొండలు రెడ్డి, లెక్కల రమేష్ రెడ్డి, అత్యాల ఇసాక్, అంద్రా వెంకట్రావు, పెద్దిరెడ్డి పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# పిన్నిక శివను సన్మానించిన బిజెపి నాయకులు



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఫిబ్రవరి 6**
శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు మెంబర్ గా నూతనంగా ఎన్నికైన పిన్నిక శివ యాదవ్ ను బిజెపి నాయకులు అభినందనలు తెలిపారు. శుక్రవారం స్థానిక బిజెపి కార్యాలయంలో శివ యాదవ్ ను ఆ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ శివ కూటమిలోని టిడిపిలో పనిచేస్తూ ప్రజాసేవలో ఎంతో సేవలు చేశారని కొని ఆడారు ఇటువంటి పదవులను మరెన్నో అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు శిరసనగండ్ల శ్రీనివాసులు, జిల్లా నాయకులు కోటపాటి శ్రీకాంత్, అల్లాకుల సుబ్బారావు, సింగరి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలి

## పొదిలి తహసిల్దార్ కృష్ణారెడ్డి

**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 6**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే విధంగా చదువుకోవాలని మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి చెప్పారు. పట్టణంలోని వీరిశెట్టి విద్యాసంస్థల విద్యార్థుల వీడ్కోలు సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. అలాగే తమ పిల్లల పట్ల తల్లిదండ్రులు పెంచుకున్న ఆశలు, ఆశయాలు నెరవేరే విధంగా విద్యార్థులు భవిష్యత్తులో తయారు కావాలని ఆయన ఆకాంక్షించారు. జీవితంలో విద్యార్థి దశ అత్యంత కీలకమైందన్నారు. ఆ దశలో ఎటువంటి పొరపాట్లు చేసిన, బంగారపు భవిష్యత్తు అంధకారమవుతుందని తహసిల్దార్ కృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరి శెట్టి కళాశాల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అద్దంకిలో పశుసంవర్ధక శాఖ జేడీ పర్యటన

## యానిమల్ హాస్టల్, మెగా గోకులం షెడ్లకు స్థల పరిశీలన



**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్, ఫిబ్రవరి 6:**
ప్రకాశం జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వరరావు శుక్రవారం అద్దంకి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అద్దంకి ప్రాంతీయ పశు వైద్యశాలను సందర్శించడంతో పాటు, ధర్మవరంలో పలు అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అద్దంకి ప్రాంతీయ పశు వైద్యశాల సందర్శనలో భాగంగా ఆసుపత్రి పరిసరాలను, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పశువులకు అందుతున్న వైద్య పరీక్షలు, అందుబాటులో ఉన్న మందుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం అద్దంకి మండలం ధర్మవరం గ్రామంలో పర్యటించిన జేడీ, అక్కడ నూతనంగా నిర్మించనున్న మెగా పశు గోకులం షెడ్ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం స్థానిక రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి రైతులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు.



**యానిమల్ హాస్టల్ ఏర్పాటుకు సన్నాహాలు**
అద్దంకిలో పాడి పశువుల సంరక్షణ, పెంపకాన్ని మరింత ప్రోత్సహించేందుకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 'యానిమల్ హాస్టల్' ఏర్పాటు చేయనున్నట్లు జేడీ వెల్లడించారు. దీని కోసం దాదాపు 2 నుండి 3 ఎకరాల స్థలం అవసరమవుతుందని, ప్రస్తుతం అందుకు తగిన స్థల పరిశీలన జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో జేడీ వెంకటేశ్వరరావుతో పాటు అద్దంకి పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) డాక్టర్ బ్రహ్మయ్య, కొరిశపాడు పశువైద్యాధికారి రాంబాబు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి పై కూటమి బ్రహ్మాస్త్రం సిద్ధం




**విజయవాడ, ఫిబ్రవరి 6, పెన్ పవర్:**
ఏపీ విషయంలో భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. ప్రత్యేకంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తో సమావేశం కావడం వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ పర్యటన నుంచి వచ్చిన వెంటనే పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబుతో సమావేశం అయ్యారు. వారిద్దరి మధ్య సుదీర్ఘ భేటీ కొనసాగింది. ఇది సాధారణ భేటీ కాదని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్ళతో పెకిలించే భారీ వ్యూహంతో జరిగిన సమావేశం అని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లోని ప్రకంపనలు సృష్టిస్తోంది. మున్ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చాలా అంశాల్లో టార్గెట్ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.పవన్ ఢిల్లీ వెళ్లారు. అమిత్ షా తో భేటీ అయ్యారు. అటు నుంచి వచ్చిన వెంటనే జనసేన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలకు కీలక ఆదేశాలు ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే విషయంలో వైఫల్యాలను ప్రస్తావించారు. చివరకు తన సోదరుడు నాగబాబును సైతం తప్పు పడుతూ మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. తిరుమల లడ్డు వివాదానికి సంబంధించి ఎందుకు మాట్లాడలేదని కూడా ప్రశ్నించారు. అలా సొంత పార్టీ శ్రేణులను అప్రమత్తం చేసిన పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబుతో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఈరోజు మళ్లీ సీఎం చంద్రబాబు తో పాటు బిజెపి నేతలతో కూడా సంయుక్త సమావేశం నిర్వహిస్తున్నారు పవన్. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసుకుంటూ భారీ వ్యూహం సిద్ధమవుతున్నట్లు స్పష్టమవుతోంది.నెయ్యి వివాదానికి సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం చేపట్టిన విచారణ, దానికి సంబంధించి ఛార్జ్ షీట్ కోర్టులో దాఖలు చేసింది. అయితే 36 మంది నిందితులుగా చూపింది. అందులో కల్తీ నెయ్యి సరఫరా చేసిన డైరీ యజమానులు, టిటిడి మాజీ ఉద్యోగుల పాత్ర బయటపడింది. నెయ్యి బదులు పామాయిల్ మిశ్రమాన్ని, కెమికల్స్ ను వాడి కోట్లాదిమంది భక్తుల నమ్మకాన్ని తాకట్టు పెట్టిన వారిని అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం బలమైన సందేశాన్ని పంపాలని నిర్ణయించింది. కేవలం అరెస్టులకి పరిమితం కాకుండా.. గత ప్రభుత్వంలోని కీలక నేతల ప్రమేయంపై ఆధారాలను ప్రజల ముందు ఉంచే ఆలోచనలో ఉంది కూటమి.ఒక్క మాటలో చెప్పాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక విధానాలను ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేయనుంది కూటమి. ఈ అంశాన్ని కేవలం ఒక కేసుగా మాత్రమే కాకుండా.. హిందూ ధర్మ పరిరక్షణ కోణంలో సామాన్య భక్తుల దగ్గరకు తీసుకెళ్లాలని చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఎదురుదాడిని సమర్థవంతంగా తిప్పి కొట్టడమే కాకుండా.. వారు చేసిన తప్పులను ప్రజల వద్ద చర్చించేలా ప్రచార వ్యూహాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో ప్రజాక్షేత్రంలో భారీ బహిరంగ సభలు లేదా ధర్మరక్షణ యాత్రల ద్వారా ప్రజలకు వాస్తవాలను వివరించే అవకాశం ఉంది. ఈ విషయంపైనే పవన్ కళ్యాణ్ కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో చర్చించారని.. ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత పవన్ ఈ విషయంపై సీఎం చంద్రబాబుతో చర్చించారని.. ఈరోజు రాష్ట్ర బిజెపి నేతలతో కలిసి భారీ వ్యూహరచన చేయనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే టార్గెట్ అవుతుందన్నమాట.

# దశాబ్దాల కాలంనాటి ప్రజల రోడ్డు సమస్య నెరవేర్చిన ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 6**
రాచర్ల మండలం గౌతవరం గ్రామానికి చెందిన ప్రజలు సరైన రోడ్డు మార్గం లేదని ఎన్నో ఏళ్ల నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం రాచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కటిక యోగానంద్ , గ్రామ ప్రజలు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దృష్టికి తీసుకుని వచ్చిన వెంటనే 73 లక్షల రూపాయలతో అనుమలపల్లె నుండి గౌతవరం వరకు సి సి రోడ్డు మంజూరు చేయించి శుక్రవారం నాడు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి , జిల్లా కలెక్టర్ రాజబాబు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు . గ్రామ ప్రజల దశాబ్దాల కల నెరవేర్చిన సందర్భంగా మండల నాయకులు, పంచాయతీ , గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు



కార్యక్రమంలో రాచర్ల మండల కూటమి నాయకులు,



కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళను చంపిన వ్యక్తి అరెస్టు





**పొదిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 6**

ఒక మహిళను చంపిన చంపిన వ్యక్తిని పొదిలి పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం నాడు పొదిలి పోలీసు స్టేషన్ లో ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను కనిగిరి డివైస్ పి సాయి ఈశ్వర్ వెల్లడించారు. మండలంలోని గోగినేని వారి పాలెం గ్రామంలో ఏడుకొండలు అనే వ్యక్తి పలువురు మహిళలతో అక్రమ సంబంధం కొనసాగిస్తూ, అదే గ్రామానికి చెందిన ఒంటరి మహిళ పి. బుల్లెమ్మ అనే మహిళపై కన్నేశాడు. అయితే ఆ మహిళ అతనితో అక్రమ సంబంధం కొనసాగించేందుకు అంగీకరించకపోవడంతో, ఆమెను ఏడుకొండలు తాడుతో గొంతు బిగించి అతి దారుణంగా చంపేశాడు. ఈ సంఘటనపై పొదిలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తుండటంతో రెండు మాసాల నుండి పరారీలో ఉన్న ఏడుకొండలు దర్యాప్తు ముమ్మరం కావడంతో, వీఆర్వో ముందు లొంగిపోయాడు. వీఆర్వో సమాచారం మేరకు నిందితుడు ఏడుకొండలు పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగిందని డివైఎస్పి సాయి ఈశ్వర్ చెప్పారు. ఈ కేసులో కీలకంగా వ్యవహరించి, నిందితుడినే కనిపెట్టిన పొదిలి పోలీసు కానిస్టేబుల్స్ షాకీర్, కోటి లను డివైఎస్పీ సాయి ఈశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పేద కుటుంబ గృహం దగ్ధం

### - రూ. 2 లక్షల ఆస్తి నష్టం




**పెన్ పవర్ తర్లుపాడు ఫిబ్రవరి 5**

మార్కాపురం జిల్లా తర్లుపాడు మండలం కెతగుడిపి గ్రామంలో గురువారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో వెలుగు రమణ నివాస గృహం పూర్తిగా దగ్ధమై సుమారు రూ. రెండు లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. ఇంట్లోని గృహోపకరణాలు, దుస్తులు, నిత్యావసర సరుకులు మంటల్లో కాలిపోయాయి. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ ఇంజన్ సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చింది.

ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే సచివాలయం సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## ఉపాధి హామీ పథకం పనులను వేగవంతం చేయాలి

### ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 6**

మండలంలోని పంచాయతీలలో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య ఉపాధి సిబ్బందికి సూచించారు మండల కేంద్రంలోని సి ఎస్ పురం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉపాధి హామీ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్య హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో పథకం పేరును వికసిత్ భారత్ – జీ రామ్ జీ గా మార్పు చేసినట్లు తెలిపారు. ఈ కొత్త చట్టం ఏప్రిల్ 1వ తేదీ నుండి అమలులోకి వస్తుందని ఆయన వెల్లడించారు. ఇప్పటివరకు ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అన్ని పనులకు సంబంధించిన బిల్లులను, అలాగే మార్చి 31వ తేదీ వరకు చేపట్టే పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం పూర్తిగా చెల్లిస్తుందని స్పష్టం చేశారు. ఈ విషయంలో సిబ్బంది ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. మార్చి 15 తర్వాత సమర్పించే బిల్లుల చెల్లింపులో జాప్యం జరిగితే ఉపాధి హామీ సిబ్బందిదే బాధ్యత అని అన్నారు గ్రామ పంచాయతీల పరిధిలో ఉపాధి కూలీలకు నిరంతరంగా పనులు కల్పించడం అత్యంత ముఖ్యమని ఎంపీడీవో అన్నారు. పనుల నమోదు, కొలతలు, బిల్లుల సమర్పణలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఏపీవో సుబ్బారావు, ఈసి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.




## గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ హసీనా ఆధ్వర్యంలో మంత్రి గొట్టిపాటి ఎమ్మెల్యే అశోక్ రెడ్డిలకు హారతి పట్టిన మహిళలు



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 6**

కొమరోలు మండలం చింతల పల్లె పంచాయతీలోని కసినేపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శుక్రవారం హాజరైన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు , గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, తదితర నేతలకు గిద్దలూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ షేక్ హసీనా ఆధ్వర్యంలో మహిళలు హారతి పట్టి పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. విద్యుత్ సబ్స్టేషన్ వేదిక వద్దకు వచ్చేందుకు ప్రధాని ఆర్ అండ్ బి రోడ్డు వద్ద వాహనం దిగిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ముత్తముల అశోక్ రెడ్డి తదితర నేతలకు హసీనా ఆధ్వర్యంలో మహిళలు హారతిపట్టి దారి పొడవున పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు .ఆ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి షేక్ హసీనాను, మహిళలను అభినందించారు .ఆ కార్యక్రమంలో కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరం రెడ్డి శంకర్ రెడ్డి ,ముత్తుముల ఎల్లారెడ్డి ,మల్లికార్జునరెడ్డి, వార్డ్ మెంబర్ సుభాని, మార్కాపురం డిఎస్పి నాగరాజు, గిద్దలూరు సీఐ రామకోటయ్య, కొమరోలు ఎస్సై జె నాగరాజు, పోలీస్ సిబ్బంది తోపాటు పలువురుకూటమి పార్టీల నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులందరూ భూ వివరాలను నిర్ధారణ చేసుకోవాలి

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఫిబ్రవరి 6**

రైతులందరూ భూ వివరాలను నిర్ధారణ చేసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ కె వి ప్రసాద్ అన్నారు మండలంలోని కోవిలంపాడు గ్రామ సచివాలయం నందు శుక్రవారం రెవిన్యూ గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కె.వి. ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి వివరాలను రైతులందరూ సరిచూసుకొని నిర్ధారణ చేసుకోవాలని సూచించారు గతంలో మంజూరు చేసిన భూ పుస్తకాలలో ఆన్లైన్ నమోదు సమయంలో పేర్లు, ఫోటోలు, భూవిస్తీర్ణం, తండ్రి పేరు, ఆధార్ వివరాల్లో తప్పులు ఉన్న రైతులు వాటిని సరిచూసుకొని భూమి వివరాలను పూర్తి ఆధారాలతో రెవిన్యూ అధికారులకు అర్జీ రూపంలో తెలియజేసి అధికారుల దగ్గర ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేసిన వెంటనే పై అధికారులకు తెలియజేస్తామని అన్నారు ఎల్.పీ. నంబర్ లో తేడాలు ఉన్న రైతులు తప్పనిసరిగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి సవరణలు చేయించుకోవాలని సూచించారు. కోవిలంపాడు రెవెన్యూ పరిధిలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూ రికార్డులలోని లోపాలను సరిదిద్దుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ కె.వి. ప్రసాద్ సూచించారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, ఆర్ ఐ సురేష్, వీఆర్వో జాన్ లిపి , నీటి సంఘం అధ్యక్షులు, మోహన్ రెడ్డి, నారాయణస్వామి దేవస్థాన మాజీ కమిటీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, షేక్ నాయబ్ రసూల్, షేక్ ఖలీల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యలో రాణిస్తే భవిష్యత్తులో ఉన్నతంగా స్థిరపడతారు




**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 6**

ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని, పాఠశాలలో నిర్వహించే ప్రతి పరీక్షలలో ప్రతిభ చూపించి, మార్కులు సాధిస్తే ప్రధాన పరీక్షలలో ఉత్తమ మార్కులతో ఉన్నతఫలితాలు సాధిస్తారని యం ఈఓలు పి, ఆంజినేయులు, మల్లు నాయక్ లు అన్నారు. శుక్రవారం స్థానిక ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల బాలురు పాఠశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బుడితి పెద్దిరాజు ఆధ్వర్యంలో పదోవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ముందుగా చదువుల తల్లి సరస్వతీకి జ్యోతిప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యా శాఖ అధికారులు పి ఆంజనేయులు,మల్లు నాయక్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యంఈఓలు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను నిర్దేశించిన మార్గదర్శకాలను చక్కగా పాటించి ఉన్నత ఫలితాలను సాధించేలా శ్రమించాలని సూచించారు. తరగతి గదుల్లో బోధించే విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపుతాయని అవి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని చెప్పారు. పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించి విద్యార్థి జీవితంలో పొందే మొట్టమొదటి పట్టాను చాలా ప్రశంసనీయంగా అందుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశయాలను సరైన క్రమంలో పయనించి వాటిని సాధించే దిశగా ప్రయత్నం చేయాలని చెప్పారు. అనంతరం ప్రిన్సిపాల్ పెద్దిరాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతి విషయంలో తోడుగా ఉన్నామనిచెప్పారు. పదవ తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా కృషి చేసామని చెప్పారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు యంఈఓ ఇందిరా ప్రసాద్. సిబ్బంది పాల్గొన్నారు.

## 132/33 కె వి సబ్ స్టేషన్‌ను పరిశీలించిన విద్యుత్ మంత్రి గొట్టిపాటి




**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 6**

గిద్దలూరు పట్టణంలోని 132/33 కె వి విద్యుత్ కార్యాలయాన్ని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి , జిల్లా కలెక్టర్ రాజబాబు లు సబ్ స్టేషన్ లో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యుత్ సరఫరా, అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారుల ను మంత్రి అడిగి తెలుసుకున్నారు ప్రజలకు ఇబ్బంది లేకుండా తగు, ట్రాన్స్ ఫార్మర్ లు, మరమ్మతులు చేయాలని అభివృద్ధి కి సంబంధించిన ఏ విషయం అయినా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి ట్రాన్స్ కో బి రాజ గోపాల్ నాయుడు, ఇంజనీర్లు ఎస్ కె అమీన్,పి కిషోర్ కుమార్,కె సత్య ప్రసాద్, క్రిష్ణ రెడ్డి, ఏ డి. ఎమ్ రవిశంకర్, ఏ ఈ సురేష్ కుమార్,డి సుబ్రమణ్యం. విద్యుత్ శాఖ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆకస్మిక సందర్శన



**పెన్ పవర్, కంభం ఫిబ్రవరి 6**

కంభం మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీరభద్రాచారి నర్సిరెడ్డిపల్లె రోడ్డులో గల ఎంపీపీ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ముందుగా పాఠశాల సందర్శించి పరిసరాలను చూడడం జరిగింది. పాఠశాల విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి, వారి చదువు పాఠశాలలో లభిస్తున్న సౌకర్యాలు వారికి ఎదురవుతున్న సమస్యలపై వివరంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ధైర్యంగా, చక్కగా సమాధానాలు ఇవ్వడం గమనించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మంచి స్థాయిలో ఉన్నారని ప్రశంసించారు. అనంతరం ఉపాధ్యాయుల బోధనా విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ పిల్లలపై చూపుతున్న శ్రద్ధకు ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల రికార్డు లను హాజరు పట్టికలు, అకడమిక్ రికార్డులు,నిబంధనల ప్రకారం నిర్వ హిస్తున్నారని ప్రశంసించారు. అలాగే పాఠశాల మరింత అభివృద్ధి చెందేం దుకు అవసరమైన కొన్ని సూచనలు ఉపాధ్యాయులకు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బి. విజయలక్ష్మి ప్రధానోపాధ్యాయులు సి హెచ్ భాస్కర్ జి. జ్యోతి లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాంజలి 2.0 పై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహణ

### ఎంఇఓలు హారేరామ్, గోవర్ధన్

**గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 06**

సమాజాన్ని, పాఠశాలకు అనుసంధానం చేయుట అనే ప్రదానంశంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యాంజలి 2.0 పోర్టల్ లో పాఠశాలన్నిటినీ రిజిస్ట్రేషన్ చేసే క్రమంలో భాగంగా జడ్.పి.హెచ్.ఎస్ గుడ్లూరు పాటశాల నందు మండలస్థాయి విద్యాంజలి2.0 కార్యక్రమం మండలంలోని అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఏర్పాటుచేసి, అవగాహన కల్పించడమైనదని మండల విద్యాశాఖ అధికారులు బి.హరిరామ్, ఎం.గోవర్ధన్ లు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వంచే నడపబడుతున్న విద్యాంజలి పోర్టల్ 2.0 ద్వారా పాఠశాలలను సమాజాన్ని ఏవిధంగా అనుసంధానం చేయాలనే అంశం వివరించడం జరిగిందన్నారు. ఈ అనుసంధానం వలన పాఠశాలకు కావలసినటువంటి మౌలిక వసతులు ఏ విధంగా ఏర్పాటు చేసుకోవాలి. అదేవిధంగా పాఠశాలకు కావలసినటువంటి సేవలను ఏ విధంగా పొందాలి, అనేటటువంటి అంశాలన్నిటిని వివరించడం జరిగిందన్నారు. తదనంతరం మండలంలో ఉండేటువంటి అన్ని పాఠశాలలను ఈ విద్యాంజలి 2.0 పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసి వారి కావాల్సినటువంటి సేవలు మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ నీడిల్స్ ను అందజేయడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్.పీ.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు పీ.రామ్మోహన్, జిల్లాస్థాయి ట్రైనింగ్ పూర్తి చేస్తున్న చేవూరు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎన్. శ్రీనివాసరావు, ఆర్.పీ జి.వెంకటేష్ యాదవ్ మరియు మండలంలోని అన్ని హైస్కూల్స్, కేజీబీవీ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com